# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 153 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 11 - జున్- 2025


## సినిమా షూటింగ్‌లకు ఇకపై సింగిల్ విండోలోనే అనుమతులు



## ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు

ఉగ్రవాదం ప్రపంచ సమస్య...
రెండు దేశాల మధ్యది కాదన్న జైశంకర్
అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్ మిగతా..2లో



## బోనాల ఉత్సవాలు.. రూ. 20 కోట్ల కేటాయింపు..

గతంలో జరిగిన దానికంటే ఈసారి ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు.
సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని..
పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని మంత్రి అన్నారు.

అమరావతి : నగరంలో ప్రసిద్ధి చెందిన పండుగ బోనాల ఉత్సవాలు అని .. త్వరలో ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. పండుగ కోసం ప్రభుత్వాన్ని రూ. 30 కోట్లు అడిగామని.. రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు నిర్వహించాలని మిగతా..2లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్



- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.
- ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

### కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!

## కాళేశ్వరం కమిషన్ విచారణ క్లైమాక్స్

- కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల ప్రకారం 11వ తేదీన కమిషన్‌కు కేసీఆర్ హాజరుకానున్నారు.
- కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించే అవకాశం ఉంది.


వివరాలు 2లో..

## ఎర్రవల్లిలో కొనసాగుతున్న కేసీఆర్ హరీష్ రావు భేటీ..



- జూన్ 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకానున్న నేపథ్యంలో..
- ఆర్థిక అక్రమాల ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోస్ కమిషన్ విచారణ కొనసాగుతోంది.

హైదరాబాద్ : ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ల సమావేశం కొనసాగుతోంది.

## అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు.. అధికారులను ఆదేశించిన మంత్రులు




హైదరాబాద్ : ఈనెల 26 నుండి జూలై 24వ తేదీ వరకు నిర్వహించే ఆషాడ మాస బోనాలను అంగ రంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లు అధికారులను ఆదేశించారు. ఎంసీహెచ్‌ఆర్డీ తుంగభద్ర బ్లాక్ లో మంగళవారం ఆషాడ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ 20 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఉత్సవాలు ఈనెల 26 న ప్రారంభమై జూలై 24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మిగతా..2లో

## చెల్లినే వదలలేదు.. మహిళలకు ఏం గౌరవం ఇస్తారు: షర్మిల



- వైసీపీ నేత సజ్జలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మూరు?డిలా మాట్లాడుతున్నారని.. మహిళలను పిశాచులతో పోల్చుతారా అంటూ మండిపడ్డారు.
- తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై ఏపీపీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ..

అమరావతి, జూన్ 10: ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై

## ఇంటర్ విద్యార్థిని హత్య కేసు

# జాతీయ మహిళా కమిషన్,

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- సంచలనం రేపిన ఇంటర్ విద్యార్థిని హత్యపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు
- నిందితుడిని ?అరెస్టు చేసిన అనంతపురం పోలీసులు
- మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు.
- లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దృర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం



అమరావతి : రాష్ట్రంలో సంచలనం రేపిన ఇంటర్ విద్యార్థిని హత్యపై జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ హత్య కేసును సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్ నివేదిక పంపాలని డీజీపీకి లేఖ రాసింది. అలానే ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని తెలిపింది. మిగతా..2లో

## వేల మంది ముష్కరులకు పాక్ శిక్షణ ఎక్కడున్నా వారిని వదిలిపెట్టబోం



పాక్?కు విదేశాంగ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్
పాక్ ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశమని ఎద్దేవా

అమరావతి : పాకిస్థాన్?పై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మండిపడ్డారు. భవిష్యత్తులో ఉగ్రవాదులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని హెచ్చరించారు. టెర్రరిస్టులు ఎక్కడ ఉన్నా తిరిగి దాడి చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈయూతో ఉన్నత స్థాయి వాణిజ్య చర్చల కోసం బ్రస్సెల్స్?కు వెళ్లిన జైశంకర్, అక్కడ ఓ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

'టెర్రరిజాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశం పాక్'

"ఉగ్రవాదులు పాకిస్థాన్?లో ఉంటే అక్కడికే వెళ్లి దాడుల చేస్తాం. పాక్ ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశం. పాక్?తో యుద్ధంలో జరిగిన విమానాల నష్టంపై సరైన సమయంలో తగిన అధికారులు వెల్లడిస్తారు. భారత వైమానిక దాడులు పాక్ సైనిక మౌలిక సదుపాయాలను

## కలిసికట్టుగా యోగా డేను

# విజయవంతం చేద్దాం

- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు ప్రపంచ రికార్డు లక్ష్యం
- 5 లక్షల మందితో యోగా కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు
- ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష, అధికారులకు దిశానిర్దేశం
- ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ. మేర యోగా ప్రదర్శన
- పౌరుల సౌకర్యార్థం భారీగా రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి
- రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపు


వివరాలు 2లో..

అమరావతి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్

## రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై

# దాడులు అప్రజాస్వామికం



అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియార్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, మంగళవారం గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. మిగతా..2లో

- కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం
- మహిళల గౌరవం పేరుతో టీడీపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ
- చంద్రబాబు, బాలకృష్ణ గత వ్యాఖ్యలను గుర్తుచేసిన జగన్
- హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబు యత్నం అంటూ విమర్శలు

## ఎర్రవల్లిలో కొనసాగుతున్న కేసీఆర్ హరీష్ రావు భేటీ..

మొదటి పేజి తరువాయి

జూన్ 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకానున్న నేపథ్యంలో.. వీరి సమావేశం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఈ భేటీలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా హాజరవడం మరింత పొలిటికల్ హీట్ పుట్టిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాలు, ఆర్థిక అక్రమాల ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోస్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈ కమిషన్ కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్‌లకు నోటీసులు జారీ చేసింది.

ఆహార భద్రత ఏది..? ఐస్ క్రీమ్‌లో ఈగ.. అధికారుల నిర్లక్ష్యం..!

ఈటల జూన్ 6న, హరీష్ రావు జూన్ 9న కమిషన్ ముందు హాజరయ్యారు. నిన్న తన విచారణ అనంతరం హరీష్ రావు 5 గంటలు కేసీఆర్ తో సమావేశమై, కమిషన్ ప్రశ్నలు, సమాధానాల గురించి చర్చించారు. నేడు మరోసారి కేసీఆర్, హరీష్ రావు సమావేశం అయ్యి.. తన విచారణ అంశాలు, ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి అనే విషయాలు, రాజకీయ, చట్టపరమైన ప్లాన్‌లపై చర్చించినట్లు తెలుస్తోంది. విజిలెన్స్, నివేదికలు ఎత్తిచూపిన ప్రాజెక్టు లోపాలపై కూడా మాట్లాడినట్లు తెలుస్తోంది. కమిషన్ విచారణ, నాయకుల రాజకీయ వ్యూహం రాష్ట్రంలో కీలకంగా మారింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

హైదరాబాద్, జూన్ 10: తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి ఇవాళ(మంగళవారం) బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రయాణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు చంద్రయాణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించారు. దాంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

## బోనాల ఉత్సవాలు.. రూ. 20 కోట్ల కేటాయింపు..

చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు..

జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

2024 యాక్షన్ ప్లాన్‌ను సరిచేసుకుని 2025లో ప్లాన్ రెడీ చేసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లు ఈసారి జరగకుండా చూసుకోవాలన్నారు. గోల్కొండ జగదాంభిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అన్ని డిపార్టుమెంట్‌లు ఎక్కడ ఇష్యూ లేకుండా చూసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

## చెల్లినే వదలలేదు.. మహిళలకు ఏం గౌరవం ఇస్తారు

ఏపీపీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మూరు?డిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు

## వేల మంది ముష్కరులకు పాక్ శిక్షణ
## - ఎక్కడున్నా వారిని వదిలిపెట్టబోం

తీవ్రంగా దెబ్బతీశాయి. రఫెల్ ఎంత ప్రభావవంతంగా ఉందో తెలియాలంటే పాకిస్థాన్?లో నాశనమైన వైమానిక స్థావరాలే రుజువు. మే 10వ తేదీ ఉదయం మేము ఈ ఎనిమిది పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై దాడి చేశాం. నా మాట నమ్మకపోతే పాక్ వైమానిక స్థావరాల ధ్వంసమైన ఫొటోలు గూగుల్?లో అందుబాటులో ఉన్నాయి. అందులో మీరు ఆ రన్ వేలు, హ్యాంగర్లను చూడొచ్చు."

జైశంకర్, భారత విదేశాంగ మంత్రి

ఉగ్రవాదులకు జైశంకర్ స్ట్రాంగ్ వార్నింగ్

పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, మోహరించడం కొనసాగిస్తోందని జైశంకర్ మండిపడ్డారు. వేలాది ఉగ్రవాదులకు బహిరంగంగా శిక్షణ ఇస్తోందని ఆరోపించారు. ముష్కరులకు ట్రైనింగ్ ఇచ్చి పొరుగు దేశాలపై ఉసిగొల్పుతోందని విమర్శించారు. ఉగ్రవాదులు పహల్గాం ఉగ్రదాడి లాంటి అనాగరిక చర్యలను కొనసాగిస్తే తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ఆ ప్రతీకారం ఉగ్రవాద సంస్థలు, ఉగ్రవాద నాయకత్వంపై ఉంటుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

### ఉగ్రవాదుల దాడిలో 26 మంది మృతి

ఈ ఏడాది ఏప్రిల్ లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ముష్కరులు కాల్పులు జరపడంతో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడికి పాకిస్థాన్ మద్దతు ఇచ్చిందని భారత్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పాక్ తోసిపుచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో పాక్, పీఓకే లోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో వందలాది ముష్కరులు చనిపోయారు. ఆ తర్వాత ఇరుదేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. ఈ యుద్ధంలో రెండు దేశాలు తామే విజయం సాధించామని చెప్పుకున్నాయి. అనేక భారత యుద్ధ విమానాలను కూల్చేసినట్లు పాక్ ప్రగల్భాలు పలికింది. ఆ వాదనను భారత్ తిరస్కరించింది. ఆ తర్వాత భారత సీనియర్ అధికారి విమాన నష్టాలను అంగీకరించారు. అయితే కచ్చితమైన నష్టాన్ని వెల్లడించలేదు. కాగా, భారత్- పాక్ మధ్య మే 10న కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

## కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!
## కాళేశ్వరం కమిషన్ విచారణ క్లైమాక్స్

హైదరాబాద్ :కాళేశ్వరం కమిషన్ విచారణ తుది దశకు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేయనున్న విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల ప్రకారం 11వ తేదీన (రేపు) కమిషన్‌కు కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ విచారణలో మాత్రం కీలక మార్పులు చోటు చేసుకున్నట్లు సమాచారం. ఓపెన్ కోర్టు కాకుండా ఇన్ కెమెరా ముందు విచారణకు కేసీఆర్ హాజరు కానున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి హెూదాలో విచారణకు హాజరయ్యేలా కమిషన్ అవకాశం కల్పించినట్లు తెలిసింది. రేపు కమిషన్ ముందుకు ఉదయం 11 : 15 గం.లకు విచారణకు కేసీఆర్ హాజరుకానున్నారు.

అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు.. అధికారులను ఆదేశించిన మంత్రులు

ఇక కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించే అవకాశం ఉంది. సమాధానాలపై కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు సైతం చేసినట్లు సమాచారం. కమిషన్ ప్రశ్నలకు కేసీఆర్ ఏం సమాధానం ఇస్తారని తెలుగు రాష్ట్రాల ప్రజలు, రాజకీయ నాయకులు తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఇప్పటి వరకు 17 మందిని కమిషన్ విచారణ చేసింది. ఇటీవల మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావు విచారణ హాజరైన విషయం తెలిసిందే.

# కలిసికట్టుగా యోగా డేను విజయవంతం చేద్దాం

మొదటి పేజి తరువాయి

ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

### పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు

ఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. "ప్రజలను వాహనాలనుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.

### అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణ

రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18 అదనపు లోకేషన్లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వహణ కోసం 2 వేల మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారిని ముందురోజు రాత్రే ఏయూ గ్రౌండ్స్‌కు రప్పిస్తామని కృష్ణబాబు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్‌లను, 1400 బయో టాయిలెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. హాజరయ్యేవారందరికీ మ్యాట్లు, టీషర్టులు ఆయా కంపార్ట్‌మెంట్ల వద్దే అందిస్తామని పేర్కొన్నారు. విశాఖతో పాటు పరిసర జిల్లాల నుంచి ప్రజల కోసం 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధం చేశామని, సచివాలయ ఉద్యోగులకు ప్రజల సురక్షిత రవాణా బాధ్యతలు అప్పగించామని ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. హరీంద్రప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని హత్య కేసు - జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ఇంక ఈ కేసులో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అనంతపురం పోలీసులు నిందితుడు నరేష్?ను అరెస్టు చేశారు. ఇంటర్ విద్యార్థిని హత్య కేసు - జాతీయ మహిళా కమిషన్, సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు నెల రోజులుగా వీరి మధ్య ప్రేమ: ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. నరేష్?కు యువతితో 3 నెలల క్రితం పరిచయమైందని నెల రోజులుగా వీరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని తెలిపారు. అయితే ఆ యువతి నరేష్?ను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసిందని ఎస్పీ తెలిపారు. అయితే అప్పటికే పెళ్లైన నరేష్ రెండవ పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక యువతిని తీసుకెళ్లి దారుణంగా హతమార్చినట్లు వివరించారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వన్?టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్?ను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి ఘటనలను ప్రభుత్వం సీరియస్?గా తీసుకుందని, నిందితులను కేవలం అరెస్టు చేసి చట్టప్రకారం



శిక్షించడమే కాకుండా ఆ కుటుంబానికి సంబంధించిన ఆస్తులు అటాచ్ చేయడం అలాగే వారికి సంక్షేమ పథకాలు కూడా ఆపుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ 2 ఘటనలు బాధాకరం: అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. 2 ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు సీఎంకి దర్యాప్తు అంశాలను వివరించారు. అనంతపురం ఘటనలో ఓ యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా ఏడుగురాళ్లపల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడటం దారుణమని అన్నారు. ఈ 2 ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి ఈ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ: మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో, గంజాయి మత్తులోనో, వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని మండిపడ్డారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని 100 శాతం మార్పు కనిపించాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు.. అధికారులను ఆదేశించిన మంత్రులు

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ విచారణలో కీలక మార్పులు! రేపే కాళేశ్వరం కమిషన్ విచారణ క్లైమాక్స్

జూన్ 29న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో ఎదుర్కోలు, 13న రంగం( భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని, జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కళ్యాణం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం, జూలై 20న సింహ వాహిని మహంకాళి ఆలయం, మీరాళం మండి శ్రీ మహా కాళేశ్వర దేవాలయం, శాలిబండ శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవస్థానం, కార్వాన్ సబ్జి మండి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయాలలో ఆషాడ బోనాలను లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### మోయలేనంత భారమేమి కాదు.. బస్ పాస్ ధరల పెంపుపై మంత్రి పొన్నం క్లారిటీ

రాష్ట్ర ప్రభుత్వం 28 ప్రధాన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తుందని అందులో దేవాలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని, మిగిలిన 19 దేవాలయాల్లో ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని వివరించారు. ఏనుగు అంబారీ ఊరేగింపు జూలై 14న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో,20 న శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం సబ్జీ మండి, జూలై 21న అక్కన్న మాదన్న దేవస్థానం అంబారీ ఏనుగు ఊరేగింపు ఉంటుందని తెలిపారు.

ఎర్రవల్లిలో కొనసాగుతున్న కేసీఆర్ హరీష్ రావు భేటీ.. ఆ నేత కూడా హాజరు!

బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రధాన దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజెనిక్ గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసి అధికారులను మంత్రులు ఆదేశించారు. భక్తులకు రక్షిత మంచినీరు అందించాలని, నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ప్రధాన ఆలయాల వద్ద నేటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని హెచ్ ఎం డబ్ల్యు, ఎస్ అండ్ ఎస్ బి అధికారులను ఆదేశించారు . బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, దేవాలయాల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐసిడిఎస్ సహకారంతో అందించాలని సూచించారు.

ఆహార భద్రత ఏది..? ఐస్ క్రీమ్‌లో ఈగ.. అధికారుల నిర్లక్ష్యం..!

అగ్నిమాపక శాఖ అధికారులు ముందుగా దేవాలయాల్ని సందర్శించి తదుపరి ప్రణాళిక ప్రకారం సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలు ఇతర ప్రాంతాల్లో భారీ కేట్లతోపాటు , వాటర్ ప్రూఫ్ జనరేటర్లు, షామియానాలు అలాగే మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కేటాయించటం జరుగుతుందని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల లలో 700 మంది కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు, ప్రదర్శనలు అద్భుతంగా చేపట్టనున్నట్లు మంత్రులు పేర్కొన్నారు. 40 దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అమ్మవారి ఊరేగింపులో కళా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆషాడ బోనాలు ఢిల్లీ తో పాటు విజయవాడలో కూడా నిర్వహించనున్నట్లు అలాగే భ్రమరాంబ శ్రీశైలం దేవాలయాలను కూడా బోనాల ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పరిశీలించాలని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను పై సత్వరమే స్పందించాలని పోలీస్ అధికారులను మంత్రులు ఆదేశించారు. దేవాలయాలకు ఇచ్చే చెక్కులు రెవెన్యూ ,ఎండోమెంట్ విభాగాల అధికారులు కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలన్నారు . ప్రజల భాగస్వామ్యంతో దేవాలయ నిర్వాహకులతో ఆషాడ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం దేవాలయాల కమిటీలతో మంత్రులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , డీజీపీ జితేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, సీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, పోలీస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, అడిషనల్ డీజీ ఎం ఎం భగవత్, జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, టీఎస్ఎస్ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి ఎస్ జగన్ వివిధ శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం

మొదటి పేజి తరువాయి

అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు. "మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు. తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు



పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు. "కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి" అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు. టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. "ఓట్లు దక్కించుకోవడానికి 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు'' అని జగన్ విమర్శించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిప్యులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు" అని ఆయన హెచ్చరించారు.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు

మొదటి పేజి తరువాయి

ఢిల్లి : ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు.బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, "ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని



అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య" అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి" అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. "యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన 'లా ఫిగారో' పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

# సంపాదకీయం

## యుద్ధారవాలు నదీబంధనాలు

మధ్యతరగతి ప్రజల్లో వారుణాస్త్రం గురించి తెలియని వారు ఉండరు. ప్రాచీన సాహిత్యంతో పరిచయం లేకపోయినా పౌరాణిక సినిమాలు కొన్నైనా చూసి ఉంటే దాని మహిమ కొంతైనా అర్థం అవుతుంది. ప్రత్యర్థులను అన్నివైపుల నుంచి నీటి ఉధృతిలో ముంచి ఆయుధాలు ప్రయోగించకుండా కట్టడిచేసి యుద్ధంలో పైచేయి సాధించటం వారుణాస్త్ర ప్రయోగ లక్ష్యంగా ఉండేది. కల్పిత కథల్లో ఊహాస్త్రంగా దాన్ని భావించినప్పటికీ, నీటిని ఆయుధంగా ఉపయోగించుకుని శత్రువును దెబ్బతీయటం అన్ని దేశాల చరిత్రల్లో కనపడుతుంది. కాలువలకు గండికొట్టటం, వంతెనలను కూల్చటం, చెరువులను విషతుల్యం చేయటం, డ్యాంల్లో నీటిని ఒక్కపెట్టున వదలటం యుద్ధాల్లో ఎన్నో సార్లు జరిగింది. యుద్ధనీతులు, ధర్మాల పాటింపు గురించి గొప్పగా చెప్పుకొన్నా ఆచరణలో వాటికి విరుద్ధంగా జరిగిన దారుణాలే ఎక్కువ. పహల్గాంలో తీవ్రవాదుల కిరాతం తర్వాత మళ్లీ నీటి యుద్ధాల ప్రస్తావనలు ఎక్కువయ్యాయి. ఆ దారుణానికి ప్రతీకార చర్యగా సింధూ జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత పాకిస్థాన్ పాదాక్రాంతం అవ్వక తప్పదనే వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. సింధూ జలాలను కట్టడి చేస్తే పాకిస్థాన్ నవనాడులూ కుంగిపోతాయని ప్రభుత్వవర్గాల అంచనాలతో ఏకీభవించే వారందరూ ప్రకటనలతో హోరెత్తించారు. సింధూ జలాల ఒప్పందాన్నీ అది కుదరటానికి జరిగిన 10 ఏళ్ల కసరత్తునీ లోతుగా పరిశీలించిన వారు.. దాన్నుంచి వైదొలగటం అంతతేలిక కాదనే విషయాన్ని పదేపదే చెబుతున్నా దాన్ని పట్టించుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంది. ఒప్పందం కుదిరి 65 ఏళ్లు అవుతున్నా భారత్ తనకు కేటాయించిన జలాలనే ఇంకా పూర్తిగా ఉపయోగించుకోలేదు. అనుకున్న విధంగా జలవిద్యుత్తు ప్రాజెక్టులనూ సకాలంలో కట్టలేకపోయింది. లభించిన నీటిని పూర్తిగా ఉపయోగించుకోటానికి ఇంకా పదేళ్లు పట్టొచ్చు. కనీవినీ ఎరగనంత వేగంతో ఇప్పుడు ప్రాజెక్టులను కట్టి నీటిని నిలువరించినంత మాత్రాన పాక్ నుంచి తీవ్రవాదం ముప్పు ఆగుతుందన్న భరోసా లేదు! మత భావజాలం ఆధారంగా తలెత్తే తీవ్రవాదాలు ప్రభుత్వాలను సైతం ఖాతరుచేయని పరిస్థితులే చాలా చోట్ల ఉన్నాయి. ఒకనాటి రష్యాని దెబ్బతీయటానికీ, కమ్యూనిస్టు భావజాలం విస్తరించకుండా ఉండటానికీ ఇస్లామిక్ తీవ్రవాదానికి అమెరికా అండదండలు అందించింది. గల్ఫ్, అరబ్బు దేశాల్లో రాచరిక, మత రాజ్యాలకు దశాబ్దాలపాటు చేదోడు వాదోడుగా నిలబడింది. ఇప్పటికీ నిలుస్తోంది. ఇస్లామిక్ తీవ్రవాద శక్తులు తనకు ముప్పుగా పరిణమించే స్థాయికి వచ్చినప్పుడు మాత్రమే 'వార్ ఆన్ టెర్రర్' అంటూ యుద్ధాలు మొదలుపెట్టి వాటిని సైతం మధ్యలో వదలివేసింది. ఆఫ్ఘానిస్థాన్‌ను మళ్లీ తాలిబన్లకు అప్పగించటమే ఇందుకు నిదర్శనం. అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ఆశీస్సులు లేని నిరంకుశ, అప్రజాస్వామిక దేశాలను ఇప్పటికీ వేళ్లమీద లెక్కించొచ్చు. తీవ్రవాద, మతతత్వ భావజాలాలను ఓడించటంలో హింస, అణచివేత, ఆయుధ ప్రయోగాల పాత్ర ఉన్నా వాటితోనే అవి సమసిపోయిన సంఘటనలు ఆధునిక చరిత్రలో కనపడవు. తీవ్రవాదం పట్ల ఆకర్షితంకాని రీతిలో ఆర్థిక ఫలాలనూ భద్రమైన జీవితాన్నీ ప్రజలకు అందించటమే అసలు పరిష్కారం అన్నది కాదనలేని సత్యం. తీవ్రవాద సంస్థలకూ బృందాలకూ నాయకత్వం వహించే వారు పైవర్గాల నుంచి వచ్చినా ఆయుధధారులై ముందుండే వాళ్లలో అట్టడుగువర్గాలే ఎక్కువ. ఆర్థికంగా ఫలాలు దక్కని అసంతృప్తులే తీవ్రవాదానికి అసలుసిసలైన పదాతిదళాలుగా వ్యవహరిస్తున్నారు. భారత ఉపఖండంలో నదీ వ్యవస్థలు చాలా సంక్లిష్టమైనవి. కోట్లమందిని ప్రభావితంచేసే ఆ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని తీవ్రవాదాన్ని కట్టడి చేయాలనుకోవటం వ్యూహాత్మకంగా ప్రమాదాలూ సవాళ్లతో కూడుకున్నది. వాతావరణ మార్పులతో నదీ వ్యవస్థలు ఇప్పటికే అల్లకల్లోలం అవుతున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న కొన్ని దశాబ్దాల్లో పంటల దిగుబడుల్లో 10 నుంచి 40 శాతం లోపు కోతలుపడే ప్రమాదం ఉందన్న హెచ్చరికలను పర్యావరణ శాస్త్రవేత్తలు చేస్తున్నారు. 2010 జులైలో పడిన భారీ వర్షాలతో సింధూనది పరివాహక ప్రాంతం కకావికలైంది. పాకిస్థాన్‌లో అయిదో వంతు భూభాగం వరద తాకిడికి గురైంది. రెండు కోట్ల మంది తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. 140 లక్షల మంది ఇళ్లను పోగొట్టుకున్నారు. వేలమంది చనిపోయారు. ఆర్థిక వృద్ధిలో 2 శాతం కోతపడింది. నదుల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకుండా డ్యాంలు కట్టుకుంటూ పోయి, వాటిని రాజకీయ కారణాలతో నియంత్రించటం మొదలుపెడితే 2010 నాటి తరహా బీభత్సాలను ఎదుర్కోవటం ఇంకా కష్టమవుతుంది. మానవ ధనదాహ కార్యకలాపాల ప్రమేయంతో హిమాలయ నదుల ప్రవాహ ప్రకోపం ఊహించని రీతిలో వ్యక్తమవుతోంది. పాక్‌తో పాటు భారత్, బంగ్లాదేశ్‌లకు ఆ ప్రమాదం ఏదోరకంగా ఎదురవుతూనే ఉంది. గంగ, బ్రహ్మపుత్ర నదులకు తరచూ వస్తున్న వరదలే ఇందుకు నిదర్శనం. సముద్రమట్టాల పెరుగుదలకూ అదే ప్రధాన కారణం. సింధూ దాని ఉపనదుల కింద ఈనాటి వ్యవసాయానికి ఉన్న చరిత్ర కొంత విశిష్టమైంది.

# నివురుగప్పిన నిప్పు



తుపాను ముందర ప్రశాంతత అంటే ఇదేనేమో! కొద్దివారాలుగా మణిపుర్ కొంత ప్రశాంతంగా ఉందని భ్రమిస్తున్నంత సేపు పట్టలేదు... ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది. గత రెండేళ్ళుగా జాతి ఘర్షణల మధ్య చిక్కుకొని విలవిలలాడుతున్న ఈశాన్య రాష్ట్రం మళ్ళీ పతాక శీర్షికలకు ఎక్కింది. 2023 అల్లర్ల వేళ అనేక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలను ఎదుర్కొంటున్న మైతేయ్‌ల ర్యాడికల్ సంస్థ 'అరంబై తెంగోల్' (ఏటీ) నేత కనాన్ సింగ్‌ను సీబీఐ అరెస్ట్ చేయడంతో ఆదివారం ఉద్రిక్తత పెచ్చరిల్లింది. భగ్గుమన్న నిరసనల మధ్య రాష్ట్రంలో పలుచోట్ల కర్ఫ్యూ, అయిదు రోజుల పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించాల్సి వచ్చింది. వివిధ పార్టీల ఎమ్మెల్యేలు 23 మంది ఆదివారం వెళ్ళి, గవర్నర్‌ను కలసి పరిస్థితిని వివరించి, సామరస్యపూర్వక పరిష్కారానికై అర్థించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వెరసి, కేంద్రం సుదీర్ఘ జాప్యం తర్వాత ఫిబ్రవరిలో ఎట్టకేలకు అసమర్థ బీరేన్ సింగ్ సర్కార్‌ను తప్పించి రాష్ట్రపతి పాలన విధించిందన్న మాటే గానీ, మణిపుర్‌ను యథాపూర్వ స్థితికి తీసుకురాలేకపోయింది. తాజా పరిణామాలే అందుకు నిలువెత్తు నిదర్శనం. మైతేయ్‌లకు ఎస్టీ హోదాను ఇవ్వడాన్ని కుకీ వర్గ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించడం రెండేళ్ళ క్రితం జాతుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆర్థిక ప్రయోజనాలు, భూయాజమాన్యంపై అసలే దీర్ఘకాలంగా రెండు వర్గాల మధ్య నెలకొన్న అసంతృప్తి ఆ తాజా పరిణామంతో మరింత చిచ్చు రేపింది. అలా 2023 మే 3 నుంచి రాష్ట్రం అక్షరాలా తగలబడుతూనే ఉంది. ఈ ఘర్షణల వల్ల 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. బీరేన్ సింగ్ సారథ్యంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల రీత్యా ఒక వర్గానికి కొమ్ము కాస్తూ, పక్షపాతధోరణితో వ్యవహరించినట్టు ఆది నుంచీ ఆరోపణలున్నాయి. చివరకు భద్రతా దళాలు సైతం మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినట్టు వార్తలొచ్చినసంగతి మర్చిపోలేం. ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా, బీరేన్‌ను మార్చడానికి ఇష్టపడని బీజేపీ అధిష్ఠానం తీరా గత ఫిబ్రవరిలో ఆయనను పక్కకు తప్పించినా పుణ్యకాలం గడిచిపోయింది. 2022 ఫిబ్రవరి నాటి ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ మద్దతు కూడగట్టుకొని అధికారం చేపట్టినా, పట్టుమని పదిహేను నెలలకే రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. మొత్తం 60 మంది సభ్యు లున్న మణిపుర్ అసెంబ్లీలో నిజానికి బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలున్నారు. రాష్ట్రం అతలాకుతల మవుతున్న వేళ... బీరేన్ స్థానంలో అన్ని వర్గాలకూ అనుకూలుడైన కొత్త వ్యక్తిని సీఎం కుర్చీలో కూర్చోబెట్టి, రాష్ట్రపతి పాలనను నివారించి ఉండవచ్చు. కానీ, సీఎం అభ్యర్థిపై సొంత పార్టీలోనే ఏకాభిప్రాయం కుదరలేదు. పైగా, కుకీజో వర్గానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు ఏడుగురు ఘర్షణలు మొదలైన నాటి నుంచి సభకు దూరంగా ఉండడం ఆ పార్టీకి తలనొప్పిగా తయారైంది. చివరకు, ఘర్షణలు మొదలైన 21 నెలల తర్వాత రాష్ట్రపతి పాలనే శరణ్యమైంది. కానీ, అప్పటికే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈశాన్య భారత అభివృద్ధికి తామే బాటలు వేస్తున్నామంటున్న పాలక పార్టీ మణిపుర్ వ్యవహారాన్ని సరైన రీతిలో చక్కదిద్దలేకపోయిందన్న శాశ్వత అప్రతిష్ఠను మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రపతి పాలన విధించినా, పర్వత ప్రాంత రాష్ట్రంలో పరిస్థితి నేటికీ నివురు గప్పిన నిప్పులానే ఉందని శని, ఆదివారం నాటి ఘటనలు మరోమారు ఋజువు చేశాయి. అక్కడి ఉద్రిక్తతను ప్రపంచానికి నివేదిస్తున్న విలేఖరులు సైతం శనివారం భద్రతా బలగాల దాడికి గురయ్యారు. పాత్రికేయులపై రాష్ట్రంలో పదే పదే జరుగుతున్న దాడులకు నిరసనగా చివరకు సోమవారం మణిపుర్‌లోని ప్రధాన పత్రికలన్నీ తమ పేపర్‌లో సంపాదకీయ స్థానాన్ని ఖాళీగా వదిలేశాయి. పత్రికలన్నీ సమష్టిగా నిలిచి ఇలా అరుదైన రీతిలో తమ నిరసన తెలియ జేయడం ఓ బలమైన సందేశం. మణిపుర్‌లో ఇప్పటికీ మామూలు పరిస్థితులు లేవనడానికి ప్రతీక. అసలు రెండేళ్ళ క్రితం ఘర్షణలు చెలరేగగానే ఆ ఏడాది జూన్ 4న కేంద్రం ముగ్గురు సభ్యుల విచారణ సంఘం వేసింది. పదే పదే పొడిగింపుల ప్రహసనంతో సదరు సంఘం కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ దాకా దేకింది. అప్పటికైనా ఆ సంఘం కొత్తగా తేల్చేదేమిటో, దాని నివేదికతో ఒరిగేదేమిటో చెప్పలేం. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని 2023 ఆగస్టులో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యానించినా మన ఏలికలకు చీమ కుట్టినట్టయినా లేదు. నష్టనివారణలో చిత్తశుద్ధి కరవైంది. రాష్ట్రపతి పాలనతో పరిస్థితి మెరుగువతుందనుకుంటే అడియాసైంది. గవర్నర్ సైతం ఇంఫాల్ విమానాశ్రయం నుంచి ఇంటికి హెలికాప్టర్‌లో వెళ్ళాల్సిరావడం దిగ్భ్రాంతికరం. సాక్షాత్తూ బీజేపీ ఎంపీ ఒకరు 2020లో స్థాపించిన 'ఏటీ' సాయుధ పౌరసైన్యంగా మారి హింసకు పాల్పడి, ఆయు ధాలను కొల్లగొట్టినట్టు కథనం. ఎవరెన్నిమార్లు అభ్యర్థించినా, ఇప్పటికీ ఆయుధాలను అప్పగించ లేదు. రేపు అవి మరే నేరగాళ్ళ చేతిలో పడి, ఎక్కడకు దారి తీస్తాయో ఊహించలేం. గతంలో పలు తీవ్రవాద వర్గాలు నిషేధానికి గురైనా, ఇప్పటికీ ఏటీని ఎందుకు నిషేధించలేదంటే జవాబూ లేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని పెదవి విప్పకపోవడం, ప్రపంచమంతా తిరుగుతున్నా ఈశాన్యంలో పర్యటించి భరోసా ఇవ్వకపోవడం సమర్థించలేం. ఇప్పటికైనా తీవ్రతను గుర్తించి, విభిన్న వర్గాల మధ్య సామరస్యానికి కృషి చేయాలి. హింస కన్నా అభివృద్ధి ముఖ్యమని నచ్చజెప్పాలి. వేలాది సగటు మణిపురీలు అనేక నెలలుగా శరణార్థి శిబిరాల్లో తలదాచుకోవాల్సి రావడం అన్ని పార్టీల సమష్టివైఫల్యం. ఇది ఇలాగే కొనసాగితే మానవత్వానికే మాయనిమచ్చ. దేశసమగ్రతకే ప్రమాదం.

# సుపరిపాలన దిశగా నవ్యాంధ్ర

దేశ రాజకీయాల్లో పదిహేనేళ్ళు ముఖ్యమంత్రి, మరో పదిహేను సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడుగా రికార్డు ఆయన సొంతం. అడుగడుగునా ఎన్నో ఒడిదొడుకులు. ఎప్పటికప్పుడు ఎన్నో సవాళ్లూ సంక్షోభాలు. అలాంటి సమయాల్లో కూడా ధైర్యంగా నిలబడి, అవకాశాలను వెతుక్కుంటూ సవాళ్లను అధిగమించుకుంటూ సాగుతున్నారు.

### ప్రభుత్వ విద్య అభివృద్ధికి ఏమి చేద్దాం.. ?!

ముఖ్యంగా గత 5 ఏళ్లలో ఆయన ఎదుర్కొన్నన్ని సమస్యలు, సవాళ్లు, వేధింపులు అన్నీ ఇన్నీ కావు. అదే మరొకరైతే రాజకీయాల నుంచి తప్పుకునేవారు. మరో పార్టీ అయితే చెల్లాచెదురు అయిపోయేది! కానీ 74 ఏళ్ళ వయసులో కూడా చంద్రబాబు నాయుడు అద్భుతమైన పోరాట పటిమ, రాజకీయ చతురతతో ముందుకు సాగుతూ, పార్టీని కాపాడుకుంటూ తనకు తిరుగేలేదనుకున్న జగన్మోహన్ రెడ్డిని మట్టి కరిపించి మళ్లీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుపరిపాలన అందించారు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానాన్ని రెండుగా విభజించి చూస్తే రాష్ట్రాభివృద్ధి కోసం తపించే ముఖ్యమంత్రిగా కనిపిస్తారు.

నాలుగో ఆర్థిక వ్యవస్థ కోసం..ఇంకా ఎన్నెన్నో మైళ్లు నడవాలి!

### రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత

ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్న తనదైన శైలిలో పాలనను సాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు చంద్రబాబు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి...సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించడంలో ఆయనకు ఆయనే సాటి. రాష్ట్ర విభజన కంటే ఐదేళ్ల జగన్ విధ్వంసక పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని తెలుసుకున్నారు. ఈసారి అసాధారణ సంఖ్యలో సీట్లు కట్టబెట్టి, కనీవినీ ఎరుగని మెజారిటీలతో కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు మరోసారి పట్టం కట్టారు. అందుకే రాష్ట్ర భవిష్యత్తును చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రేయింబవళ్ళు పనిచేస్తున్నారు!

స్కూల్ బ్యాగ్ బరువు తగ్గించేద్దాం!

వ్యవస్థను చక్కదిద్దే పనిలో..

రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యతను భుజస్కంధాలపైనే ప్రజలు ఉంచారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ విధ్వంసమయ్యాక ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యాక వచ్చే ఐదేళ్లూ రాష్ట్రాన్ని పరిపాలించడం నల్లేరు మీద బండి నడక కాదని తెలిసినా తన అనుభవంతో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెడుతున్నారు., తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు నారాలోకేష్‌లు అహరహం



శ్రమిస్తున్నారు.!

కార్పొరేటు స్కూళ్ల ఫీజులను నియంత్రించరా?

కేంద్రం నుంచి నిధుల వెల్లువ

జగన్ తన 5 ఏళ్ల పాలనలో 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేశాడు. వాటిలో 74 పథకాలను పునరుద్ధరించారు సీఎం చంద్రబాబు. వాటికి తగిన నిధులను, వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీని, అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు ముడి ఖనిజ సరఫరా గురించి ప్రధాని మోడీతో సంప్రదించి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పోలవరానికి రూ.12,127 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లను చంద్రబాబు సాధించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు, కడప జిల్లా కొప్పర్తికి రూ.25 కోట్ల పెట్టుబడితో పారిశ్రామిక హబ్ లను సాధించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకే కాకుండా ప్రకాశం జిల్లాకు కూడా ప్రత్యేక ప్యాకేజీని సాధించారు. విశాఖ రైల్వే జోన్‌ను సాధించిన ఘనత చంద్రబాబుదే.

### అమలు దిశగా సూపర్ హామీలు

సూపర్ -6 హామీలు అమలు దిశగా అడుగులు పడ్డాయి. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. గత ఏడాది పాలనలోనే 6.5లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించడం చంద్రబాబు పాలన దక్షతకు నిదర్శనం.. వీటిద్వారా 4.5 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇది తొలి అడుగు మాత్రమేనని చెప్పాలి. ఎన్‌టిపిసి, బిపిసిఎల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా రెన్యువబుల్ పవర్, నక్కపల్లి బల్క్ డ్రగ్, రైల్వే జోన్, రిలయన్స్ సిబిజి ప్లాంట్ వంటివి ముందుకు రావడంలో చంద్రబాబు, లోకేష్‌ల కృషి అమోఘం. మెగా డిఎస్సీలో భాగంగా 16347 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఒక చరిత్రే.. గత ప్రభుత్వం పెన్షన్ రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే, చంద్రబాబు పాలనలో ఒకేసారి వెయ్యి పెంచి, వికలాంగుల పెన్షన్ రూ.6వేలు చేసి వారి జీవితాల్లో చంద్రోదయం నింపారు.. పెన్షన్ల కోసమే రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే, అదీ ఎన్డీఏకూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి. ప్రతి ఏటా 3 ఉచిత గ్యాస్ సిలండర్ల పథకాన్ని ప్రారంభించాం, తొలివిడతలో కోటి కుటుంబాలకు ఉచిత సిలండర్లు ఇచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే.

### వయసు ఛాయలు సోకని నాయకుడు

చంద్రబాబు మనసుకు వయసు ఎప్పుడూ ప్రతిబంధకం కాలేదు. చంద్రబాబు దేహానికి సైతం వయసు ఛాయలు సోకక పోవటం విశేషం. ఊపిరిసలుపని పర్యటనలు వున్నప్పటికీ, గంటల తరబడి వాహనంపై నిలబడి వుండటం, అనర్గళంగా ఉపన్యాసం ఇస్తుండటం చూసిన వారెవరైనా చంద్రబాబుకు వయసు మీరింది అనగలరా అప్పట్లో ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబుకు మాత్రమే అది సాధ్యమయింది. ప్రజాసంక్షేమం పట్ల వున్న శ్రద్ధ, చిత్తశుద్ధి, నిబద్ధత కారణంగానే చంద్రబాబుకు అంతటి శక్తి వచ్చిందనేది నిర్వివాదాంశం. ఆ సంకల్ప బలమే చంద్రబాబుకు శ్రీరామరక్ష.

# ప్రభుత్వ విద్య అభివృద్ధికి ఏమి చేద్దాం.. ?!

దశాబ్దకాలంలో గత ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ఇబ్బడిముబ్బడిగా గురుకులాలను ఏర్పాటు చేసింది. అయితే అద్దె భవనాల్లో ఏర్పాటైన ఆ గురుకులాల్లో అరకొర సౌకర్యాలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే కొత్త ప్రభుత్వం సాధారణ పాఠశాలల అభివృద్ధిని పక్కనపెట్టి, రాజకీయ లబ్ది ఆశించి, ప్రచారం కోసం కొత్త పాఠశాలలు ప్రారంభిస్తున్నాయి. విద్యాభివృద్ధి అంటే ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసుకోవడం. కానీ కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టడంతో విద్య అభివృద్ధి కాకపోగా పరోక్షంగా నష్టాన్ని కలిగిస్తోంది.

సుపరిపాలన దిశగా నవ్యాంధ్ర

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని పాఠశాల విద్య గత కొన్ని దశాబ్దాలుగా ప్రజల విశ్వాసం పొందలేక, మూతపడుతున్న బడుల సంఖ్య సంవత్సరం వారీగా పెరుగుతూనే ఉంది. మూతబడిన బడులను తెరిపించాలనే ఆలోచన గానీ, ప్రణాళిక గాని ప్రభుత్వానికి లేకుండా పోయింది. ప్రజలు కూడా తమ గ్రామంలో దశాబ్దాల క్రితం ప్రారంభించిన బడి మూతబడితే పట్టించుకోని పరిస్థితి ఉంది. అందుకే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు తమ పిల్లలను గ్రామాల నుండి వాహనాల ద్వారా ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారు.

నాలుగో ఆర్థిక వ్యవస్థ కోసం..ఇంకా ఎన్నెన్నో మైళ్లు నడవాలి!

అమల్లోకి వచ్చి 75 ఏళ్లయినా..

1948లో అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందంపై సంతకం చేసిన 90 దేశాల్లో మన దేశం ఒకటి. ఈ ఒప్పందంలోని 28 వ ఆర్టికల్ అందరికీ విద్య అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్తుంది. 1950లో అమల్లోకి వచ్చిన రాజ్యాంగం అందరికీ విద్యను అందిస్తాననే హామీని 45వ ఆర్టికల్ ద్వారా ఆదేశిక సూత్రాల్లో చేర్చింది. అయితే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయినా దీనిని అమలు చేయలేదు. కోర్టు ఆదేశాల మేరకు 2009 రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించిన విద్యా హక్కు కూడా ఉల్లంఘించబడుతుంది. కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారా అందరికీ ఉచిత విద్య అందించాలి. అందుకు జీడీపీలో ఆరు శాతం నిధులను, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో 10% నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 30% నిధులను విద్యారంగానికి కేటాయించాలి. కానీ కేటాయించలేదు.

స్కూల్ బ్యాగ్ బరువు తగ్గించేద్దాం!



విద్యా కమిషన్ సిఫారసులు..

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం స్థితి గతులను పరిశీలించడానికి విద్యా కమిషన్‌ను నియమించింది.. ఈ కమిషన్ చేసిన సిఫారసులలో మొదటిది ప్రతి మండలంలో ఎంపిక చేసిన 3 ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్(%పూూ%) ఏర్పాటు చేయాలి. ఇందులో విద్యార్థుల సంఖ్య 1500-1800 వరకు ఉండాలి. ఇది నర్సరీ నుండి ఇంటర్ స్థాయి వరకు ఉండాలి. ఇందుకు 4-5 ఎకరాల స్థలం అవసరం. బడ్జెట్ 12 కోట్లు. రెండోది ప్రతి మండలంలో 4 తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్ (%ఖీూ%) ఏర్పాటు చేయాలి. ఇందులో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ, 1,2 తరగతుల వరకు ఉండాలి. ఇందుకు కనీసం ఎకరన్నర స్థలం అవసరం. బడ్జెట్ 3.5 కోట్లు. అంటే దశల వారీగా 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని 632 మండలాల్లో %పూూ, ఖీూ%లు ఏర్పాటుకు అయ్యే ఖర్చు 31,600 కోట్లు. మూడోది డ్వాక్రా గ్రూపు మహిళలకు బస్సులు కొనడానికి రుణాలు ఇచ్చి ఇవే బస్సులను ఈ %పూూ,ఖీూ%లకు విద్యార్థుల రవాణాకు ఉపయోగించాలని సిఫారసులను చేశారు.

కార్పొరేటు స్కూళ్ల ఫీజులను నియంత్రించరా?

ఉపాధ్యాయ శిక్షణ..

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ఉపాధ్యాయ శిక్షణా కళా శాలలు నాలుగు, జిల్లా స్థాయిలో డైట్ కళాశాలలు పది ఉన్నాయి. ఈ కళాశాలల్లో ప్రొఫెసర్, అధ్యాపక, లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఉపాధ్యాయుల శిక్షణ నామ మాత్రమైంది. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ విధానాలు మారడంతో ప్రైవేట్ రంగంలో ఉపాధ్యాయ శిక్షణా కళా శాలలు పెరిగిపోయాయి. వీటిలో కూడా శిక్షణ నాసిరకంగా ఉండడంతో ఉపాధ్యాయులలో వృత్తి పరమైన నాణ్యత తగ్గిపోయింది. అందుకే శిక్షణా కళాశాలలను పటిష్టం చేయాలి.

ప్రభుత్వ కర్తవ్యాలు..

బాల బాలికలు అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించడానికి పాఠశాల విద్యను పటిష్టమైన ఏకరూప విధానాలతో అమలు చేయాలి. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలోని ఖాళీలన్నింటిని శాశ్వత ప్రాతిపదికన అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేసి పటిష్టం చేయాలి. పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేస్తూ అన్ని ప్రభుత్వ/జిల్లా పరిషత్/మండల పరిషత్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ పాఠశాలలు, యాజమాన్యాలలోని గురుకులాలు, మోడల్, కేజీబీవీ పాఠశాలలను విద్యాశాఖ పరిధిలోనే పర్యవేక్షణ జరిగేలా చూడాలి. పాఠ శాలల్లోని ఖాళీ పోస్టులన్నీ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే భర్తీ అయ్యేలా నియామకాలు, పదోన్నతులు, బదిలీలు నిర్వహించే శాశ్వత విధానాన్ని రూపొందించాలి.

బోధనేతర పనులు అప్పగించకుండా..

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించి సంవత్సరకాలం అంతా మార్పులు లేకుండా అమలు చేయాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా బోధన పైననే కేంద్రీ కరించే వాతావరణాన్ని సృష్టించాలి. యాప్‌లతో రిపోర్టులు, సర్వేల బాధ్యత లేకుండా విద్యాపాలన ఉండాలి. పర్యవేక్షణ అధికారులైన ఎంఈఓ, డిప్యూటీ విద్యాధికారులకు కూడా పర్యవేక్షణేతర పనులు ఉండకూడదు. పాఠశాలలన్నింటికి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలి.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు : రాచర్ల మండలం, యడవల్లి గ్రామంలో 24 ఏళ్ళ తర్వాత అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించటం, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవటం, ఈ కార్యక్రమంలో తాను పాలు పంచుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, యన్నం చిన్న వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, మైలగాని సుబ్బయ్య, మొర్రి వెంకటేశ్వర్లు, కంబాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పాల్గోన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు..




:గిద్దలూరు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు గారి నట వారసుడు బసవతారక కాన్సర్ హాస్పిటల్ చైర్మన్, నటసింహం, హిందూపురం శాసనసభ్యులు, పద్మశ్రీ గౌ.శ్రీ నందమూరి బాలకృష్ణ గారి జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు స్థానిక శాసనసభ్యులు కేక్ కట్ చేసి నాయకులకు, అభిమానులకు తినిపించి నందమూరి బాలకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కేవలం నటననే కాకుండా, మంచి సేవా దృక్పథంతో బసవతారక కాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ 50 ఏళ్లుగా విలక్షణమైన నటనతో అలరిస్తున్న బాలకృష్ణ గారు భవిష్యత్తుతో మరెన్నో చిత్రాలు చేస్తూ అఖండ -2 ఘన విజయం సాధించాలని కోరుకుంటూ గిద్దలూరు నియోజకవర్గం తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ప్రజా ప్రతినిధులు, నందమూరి అభిమానులు పాల్గోన్నారు..



## రెయిన్బో పాఠశాలను సిజ్ చేయాలి: ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్



కర్నూల్ : ఎమ్మిగనూరు పరిమితికి మించి అడ్మిషన్స్ చేసుకుంటున పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి నందవరం ఇంచార్జి ఎంఈఓ రామాంజనేయులు గారికి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా రెయిన్బో పాఠశాల యాజమాన్యం వ్యవహరించడం జరుగుతుందనీ పాఠశాలలో ఉన్న వాహనాలుకు సరైన ఫిట్నెస్ లేకుండా వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం దారుణమనీ పాఠశాలలో మౌలిక వసతులు మరుగుదొడ్లు పరిశుభ్రత శానిటేషన్ ఇతర వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డొనేషన్ల రూపంలో ఫీజుల రూపంలో దీనికి అదనంగా బుక్స్ ఫీజు అని యూనిఫామ్ ఫీజు అని ఇతర ఫీజులు తో కలిపి వేలకు వేలు వసూలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. అంతే కాకుండా ఆ పాఠశాలల గదులలో విద్యార్థులను పరిమితికి మించి కూర్చోబెట్టడం జరుగుతుంది మరియు రంగు రంగు కరపత్రాలతో నందవరం పరిసర ప్రాంతాల్లో పంచి విద్యార్థుల తల్లిదండ్రులు ఆకర్షితులుగా చేసి అడ్మిషన్ చేసుకునే ముందు మా పాఠశాలలో చాలా తక్కువ ఫీజు ఉంటుందని చెబుతూ వారు అడ్మిషన్ అయిన తర్వాత వారు చెప్పినటువంటి దానికి మూడు నాలుగు రెట్లు అదనంగా విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరిచి వసూలు చేయడం జరుగుతుంది ఇలా చేయడం వలన పేద విద్యార్థులు తల్లితండ్రులు అయినాటువంటి వారు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు కట్టలేక భయపడాల్సినటువంటి పరిస్థితి ఈరోజు రెయిన్బో పాఠశాల కనపరుస్తూ ఉందని, గత సంవత్సరంనుంచి విద్యా అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు, ధర్నాలు చేసిన కానీ వారు మా మాటలను పెడ చెవిన పెట్టి రెయిన్బో పాఠశాల ఇచ్చేటటువంటి ముడుపులకు లొంగి యాజమాన్యాల కే వత్తాసు పలకడం సిగ్గుచేటు అని అన్నారు.ఇకనైనా విద్యాధికారులు స్పందించి తక్షణమే పాఠశాల కొత్త అడ్మిషన్లను ఆపివేసి పాఠశాలను సిజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు దారి తీస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మనోజ్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మిగనూరులో బుట్టా ఫౌండేషన్ ఉచిత భోజన కార్యక్రమం మూడవ రోజు విజయవంతం

### డీఎస్సి అభ్యర్థుల కోసం అభినందనీయ సేవలతో ముందుంటున్న బుట్టా ఫౌండేషన్



ఎమ్మిగనూరు, : కర్నూల్ డీఎస్సి పరీక్షల కోసం ఎమ్మిగనూరుకు వచ్చిన అభ్యర్థుల కోసం బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ రోజు మునిసిపల్ వైస్ చైర్మన్, వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్ పాల్గొని అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ు "బుట్టా శివ నీలకంఠ గారు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో మందికి శక్తినిస్తోంది. చదువుపై పూర్తి దృష్టి సారించేందుకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంది," అన్నారు. అభ్యర్థులను ఉద్దేశించి ు "ఎలాంటి సంకోచం లేకుండా వచ్చి భోజనం చేయండి. మీ విజయం కోసమే ఈ సేవలు. బుట్టా ఫౌండేషన్ తరపున అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లతారెడ్డి, పామయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచిన సాక్షి మీడియాను రద్దు చేయాలి.

### (మీడియా సాక్షి కృష్ణంరాజు. కొమ్మినేని శ్రీనివాస రావుల పై చర్య తీసుకోవాలి).




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోనీ తెలుగుదేశం పార్టీ మహిళలు మహిళా కార్యకర్తలు స్థానిక పాత బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి తరంతరం అక్కడినుండి ర్యాలీ చేసుకుంటూ గౌడు సెంటర్ నందు మరియు నందమూరి తారక రామారావు సర్కిల్ నందు ర్యాలీ చేయడం జరిగింది.రాష్ట్ర మహిళల ఆత్మగౌరవాన్ని కించపరించిన జగన్ మీడియా "సాక్షి", పత్రికను రద్దు చేయాలని మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మీడియా "సాక్షి"కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై చట్టరీత్యచర్యలు తీసుకోవాలని నిరసిస్తూ.. పెద్ద నినాదాలతో తెలుగుదేశం మహిళా కార్యకర్తలు తెలుగుదేశం మహిళా అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో భారీ ఎత్తున మహిళలు, మహిళా సంఘాలు, తెలుగు మహిళలతో కలసి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.



# ఆహార భద్రత చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలి..



దేవనకొండ :**రాయలసీమ న్యూస్ జూన్ 10** : తహసిల్దార్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ నిరసన ధర్నా....నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు,దళితులు, గిరిజనులు, పేదల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కే.ఎం.యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల. శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బి.కె.ఎం.యు) జాతీయ సమితి పిలుపు మేరకు దేవనకొండ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోజు రోజుకీ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా,వాటి నివారణకు ఏ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.పేదరికం, దారిద్రం ఏటా పెరగడం వలన పేదలు మూడు పూటలా తినడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆహార భద్రతా చట్టం అటకెక్కిచ్చారని దుయ్యబట్టారు.మనిషికి 5 కేజీలు ఉచిత బియ్యం తప్ప, ఇతర నిత్యావసర వస్తువులు ఇవ్వకుండా పేదలు ఏవిదంగా కడుపులు నింపుకుంటారో చెప్పాలని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.దేశంలో పేద ప్రజానీకానికి విద్య, వైద్యం, ఆరోగ్యం సక్రమంగా అందించాలని, ప్రభుత్వ భూములు ప్రతి గ్రామీణ కష్టజీవికి 2 ఎకరాలు ఇవ్వాలని, దళితులు, గిరిజనుల పై జరుగుతున్న దాడులను ఆపాలని, దేశవ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు జరిపి స్థానిక తహసిల్దార్ లకు మెమోరాండాలు సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్ద,పెద్ద కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఊడిగం చేస్తున్నదని అన్నారు. గ్రామీణ కష్ట జీవులు ఏళ్ళతరబడి పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కారని, దేశ ప్రధాని మోడీకి పేదలంటే గిట్టడం లేదన్నారు. దేశంలో 81 కోట్ల మంది ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యం తీసుకుంటున్నారంటే పేదరికం తగ్గిందా పెరిగిందా?దేశ ప్రధాని మోడీ చెప్పవలసిన అవసరం ఉందన్నారు. మోడీ ప్రచారం తప్ప పేదలకు ఏమి చేయలేదని అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, గిరిజనులపై దాడులు మహిళలు పై అత్యాచారాలు, హత్యలు చేస్తున్నా మోడీ మౌన మునిలా చూస్తూ ఉండిపోతున్నాడే తప్ప వాటిని ఆపడం లేదని ఆయన తీవ్రంగా దూయ్యబట్టారు. పేదలు చిన్న,చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినా తమ ఆస్తులు అమ్ముకొని వైద్యం చేయించుకుంటున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం వైద్యం కూడా సక్రమంగా అందించలేక పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు కూడా రాజకీయాల్లో ముఖ్యంగా స్థానిక సంస్థలు లో కీలకం కావాలని, తమ హక్కుల కోసం పోరాటాలే శరణ్యమని ఆయన తెలియజేసారు.రాష్ట్రములో కూటమి ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తున్నదని, ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు మూట కట్టి జమ్మిచెట్టుపై పెట్టారని, ఎప్పుడు ఆ మూట విప్పుతారో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేసారు. ఇళ్ల స్థలాలు ఇస్తామని చెపుతూనే వున్నడని, ఇంతవరకు, స్థలాలు ఎక్కడ ఇవ్వలేదని, సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా ఆందోళలు చేసినా చంద్రబాబు లెక్కచేయడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వడ్డే. రాజశేఖర, నగిరి. శేఖర్, టైలర్. భాష, బళ్లారి షేక్. అబ్బాస్, వడ్డే.వీరస్వామి, ముత్త. అనుమప్ప, టోపీ. శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ క్రింది డిమాండ్స్ ను రాష్ట్ర వ్యాప్తంగా మండల తహసీల్దార్ లకు అందజేశామని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సాధికారత కల్పించడానికి, దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్న సమగ్ర కేంద్ర చట్టాన్ని అమలు చేయాలని జిల్లాల్లో వ్యవసాయ మరియు ఇతర గ్రామీణ కార్మికుల రక్షణ కోసం చట్టబద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాల రాష్ట్రము లో భూమి పంపిణీ ఒక ముఖ్యమైన సమస్యగా ఉందని,మరియు వ్యవసాయ కార్మికుల సమస్యలు అసంపూర్ణగా మిగిలి పోయాయని, మిగులు భూములు,మరియు ప్రభుత్వ బంజరు భూమిని, భూమిలేని పేదలకు,దళితులకు, వ్యవసాయ కార్మికులకు, గిరిజనులకు పంపిణీ చేయాలని,ఉపాధి హామీ లో 200 రోజుల పని దినాలు,రోజువారీ వేతనం రోజుకు రూ. 700 కి పెంచాలని,రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీలో పెండింగ్లో ఉన్న బకాయిలను వడ్డీతో తక్షణమే చెల్లించాలని, వ్యవసాయ కార్మికులందరికీ 55 సంవత్సరాల వయస్సులో నెలకు రూ. 10,000 వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, రూ. యోజన కింద యూనిట్కు 10 లక్షలుఇవ్వాలని, కేరళ నమూనా తరహాలో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అమలు చేయాలని, కేజీ నుండి పీజీ వరకు అందరికీ ఫీజు లేని నాణ్యమైన విద్యను అందించాలని (అత్యాచారాల నిరోధక) చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని,మరియు వేగవంతమైన విచారణను చేసి బాద్యులపై చర్యలు తీసుకోవాలని,మరియు అన్ని జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలని ప్రభుత్వ రంగంలోని బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే పూరించాలని,మరియు ప్రమోషన్లలో రిజర్వేషన్లను పునరుద్ధరించాలని,కేంద్ర బడ్జెట్లో ఉప ప్రణాళిక కోసం కేటాయించిన నిధులను ఎటువంటి ఆలస్యం లేకుండా ఉపయోగించాలని, దేశవ్యాప్తంగా కుల గణనను సాధారణ జనాభా గణనతో పాటు నిర్వహించాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన

## పార్టీ అధిష్టానం మేరకే బీసీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిర్ణయించారు..!

### నందవరంలో మండల నాయకుల అందరి కష్టంతోనే టీడీపీకి మెజార్టీ వచ్చింది

### అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యేతో మాట్లాడి చర్చించాలి

### పార్టీలో సీనియర్లు పదవి ఉన్నా లేకున్నా కొనసాగుతున్నారు

### మాధవరావు దేశాయ్ తన రాజీనామా వెనక్కి తీసుకుంటే బాగుంటుంది

### నందవరం టిడిపి నాయకులు



కర్నూల్ ఎమ్మిగనూరు**రాయలసీమ న్యూస్ జూన్ 10** : - తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకే నియోజకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా ఉన్న కురువ బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించి కురువ మల్లయ్యను వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నిర్వహించారని టీడీపీ నందవరం మండల నాయకులు ఖాసీం వలి, ఈరన్న గౌడ్, నాగరాజు గౌడ్, రైస్ మిల్లు నారాయణరెడ్డి, చిన్న రాముడు, ధర్మపురం గోపాల్ లు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మాధవరావు దేశాయ్ నా ద్వారా మెజారిటీ వచ్చిందని చెప్పడం శోచనియంగా ఉందన్నారు. మండలంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడితేనే మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు మెజారిటీ వచ్చిందన్నారు. మీకేమైనా అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యే గారితో మాట్లాడి చర్చించాలని ఇలాంటి ప్రకటనలు మానుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీలోని సీనియర్లు ఉన్నారని వారు పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రానున్న రోజుల్లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అసంతృప్తిలో పడి రాజీనామా చేసిన మాధవరావు దేశాయ్ మీ రాజీనామాను నిర్ణయించుకొని వెనక్కి తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు ఉంటుందని దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. నందవరం మండలంలో ఏ నాయకుడు బాధలు లేదని అందరు సంతోషంగా ఉన్నారన్నారు. మండల నాయకులందరూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తున్నామని స్పష్టం చేశారు. మాధవరావు దేశాయి కూడా పార్టీలో చాలా కాలం నుండి ఉన్నారని అటువంటిది పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటూ, పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. అటువంటివారిని అండగా నిలవాల్సిన మేమందరం ఇలాంటి రాజీనామా ప్రకటనల ద్వారా తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఏమన్నా మీ సమస్య ఉంటే మండల సీనియర్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే తో చర్చించి సమస్యకు పరిష్కారం చూసుకోవాలన్నారు. మేమంతా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి వెంటే ఉన్నాం.. ఏమన్నా సమస్య ఉంటే ఆయనతో చర్చించి పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నందవరం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు

## పేద మధ్యతరగతి ప్రజలకు అనుకూల ధరలో తుడా ఫ్లాట్స్...

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుకూలమైన ధరలతో తుడా ఫ్లాట్స్ ను విక్రయిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. రేణిగుంట మండలం సూరప్పకశం లోని పద్మావతి నగర్ తుడా లేఔట్ ను మంగళవారం తుడా అధికారులతో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. లేఅవుట్ ప్లానింగ్ ను అధికారులు తుడా చైర్మన్ కు వివరించారు. కమర్షియల్ కు, రెసిడెన్షియల్ కు కేటాయించిన ప్లాట్స్ ను మ్యాపింగ్ ద్వారా అధికారులు వివరించారు. జంగిల్ క్లియరెన్స్ చేసి వీలైనంత త్వరగా మౌలిక వసతులు కల్పించి వేలానికి వెళ్లాలని తుడా చైర్మన్ అధికారులకు సూచించారు.. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సూరప్పకశం పద్మావతి నగర్ తుడా లేఔట్ లో ఇంకా 270 ఫ్లాట్లు అమ్మకానికి ఉన్నాయని తెలియజేశారు. పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనువైన ధరకు ఫ్లాట్లను విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడ సెక్రటరీ శ్రీకాంత్, ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ సుజన, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, జాయింట్ ప్లానింగ్ ఆఫీసర్ వాసుదేవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రయ్య, డివిజనల్ ఇంజనీర్ నరేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## "భక్త కన్నప్ప" సినిమాను విడుదల చేయరాదు :- వెంకటరామరాజు

### సినిమా పాత్రల పేరుతొ బ్రాహ్మణులను కించపరుస్తున్నారు

### మంచు కుటుంబంపై మండిపడుతున్న బ్రాహ్మణులు



పత్తికొండ :- బ్రాహ్మణ జాతిని కించపరిచేలా సినిమాలలో పాత్రలను సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షు వెంకటరామరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతినెలా "భక్త కన్నప్ప" సినిమాలో పాత్రలు ఉన్నాయని, "భక్త కన్నప్ప" సినిమాను విడుదల చేయరాదని డిమాండ్ చేశారు. మంచు కుటుంబం బ్రాహ్మణులను కించపరిచేలా సినిమాలలో పాత్రలను తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "దేనికైనా రెడీ" సినిమాలో కూడా బ్రాహ్మణులను అవమానపరిచే సన్నివేశాలు చిత్రీకరించారని, ఆనాడే సినిమా విడుదలను బ్రాహ్మణ సంఘాలు అడ్డుకున్నాయని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ బ్రాహ్మణ సంఘాలు మంచు కుటుంబం ఇంటిముందు ధర్నాలు చేస్తే, రాజకీయ అండతో రౌడీ లతో దాడులు చేయించి తప్పుడు కేసులు బనాయించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ సంఘాలు ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో "దేనికైనా రెడీ" సినిమాపై రిట్ వేయగా, బ్రాహ్మణులను కించపరిచేవిధంగా ఉన్న మూడు సన్నివేశాలను సినిమా నుండి తొలగించాలని హైకోర్టు మొట్టికాయలు వేసిందని ఆయన తెలిపారు. అయినప్పటికీ మంచు కుటుంబం అదే పంతాలో మరోసారి బ్రాహ్మణుల వ్యతిరేకత కూడగట్టుకుంటున్నాడని ఆయన తెలిపారు. "భక్త కన్నప్ప" సినిమాలో బ్రాహ్మణులను కించపరిచేవిధంగా ఉన్న సన్నివేశాలను తొలగించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్ వేశామని ఆయన తెలిపారు. మంచు కుటుంబం సినిమాలలో చేస్తున్న బ్రాహ్మణుల పాత్రలపై పునరాలోచించుకోవాలన్నారు. ఇప్పటికైనా మంచు కుటుంబం బ్రాహ్మణ జాతికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్లకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి .




కర్నూలు : ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ కర్నూలు పట్టణ కమిటీ సమావేశం గాయత్రి ఎస్టేట్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టి యుసిఐ జాతీయ కమిటీ మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి వి .ప్రవీణ్ హాజరై ప్రసంగించారు. 2024 మే 13న జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల కూటమి ఆటో డ్రైవర్లకు అనేక వాగ్దానాలు చేశారు. ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు, ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 15000 వేల రూపాయలు, పెట్రోల్ డీజిల్ చార్జీల తగ్గింపు, ఇండ్లు లేని గ్రామీణ ఆటో డ్రైవర్లకు మూడు సెంట్లు, పట్టణ డ్రైవర్లకు రెండు సెంట్లు చొప్పున ఇస్తామని హామీలు ఇచ్చారని, కానీ నేటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లోని పట్టణ ప్రాంతాలలో నివసించే ఆటో డ్రైవర్ల పరిస్థితి దుర్భరంగా ఉందని, ఆటోలో గిరాకీ లేక కుటుంబం గడవక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు ఆకాశాన్ని తలపించే విధంగా పెరిగాయని దీని మూలంగా ఇల్లు కిరాయిలు కట్టలేక, పిల్లల్ని స్కూల్లో చదివించలేక, వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే చంద్రబాబు నాయుడు కూటమి ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ కర్నూలు జిల్లా నాయకులు టి. తిరుపాల్ మరియు వివిధ అడ్డాల నాయకులు, బి మహేష్, పుల్లన్న, వెంకటేశ్వర్లు, రాజేష్, మధు, రాజు, సురేష్ , మల్లేష్ పాల్గొన్నారు.

## ఆటో మోటార్ కార్మికులకు చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

### ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేష్ నాయక్ మనోహర్



కర్నూలు : ఎన్నికల సందర్భంగా టీడీపీ, జనసేన కూటమి ప్రజలకు అనేక వాగ్దానాలు చేసారని అందులో భాగంగానే ఆటో మోటార్ కార్మికులకు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు, జీవో 21 రద్దు, ప్రతి డ్రైవర్ కి సంవత్సరానికి 15000 ఇస్తామని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల తగ్గింపు, అయిదు శాతం వడ్డీతో వాహనాలకు నాలుగు లక్షల వరకు రుణాలు తదితర వాగ్దానాలు చేసి అధికారానికి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక్క హామీ కూడా అమలు చేయక పోవడం పట్ల ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూల్ నగరంలో నంద్యాల చెక్పోస్ట్ నందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తీయని మాటలతో కల్లబొల్లి కబుర్లు చెప్పిన కూటమి నాయకులు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ అధికారానికి వచ్చాక హామీలను గాలికి వదిలేసారని విమర్శించారు. గత ప్రభుత్వం వాహన మిత్ర 10,000 ఇస్తూ పెనాల్టీల ద్వారా తిరిగి దోచుకున్నారని ఇప్పుడు చంద్రబాబు 15000 ఇస్తానని ఇవ్వకపోగా పెనాల్టీల బాధుడు బాదుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పరంగా అందాల్సిన తల్లికి వందనము గాని మహాలక్ష్మి పథకం గాని అందడం లేదని కనీసం ఆటో మోటార్ కార్మికులకు హామీ ఇచ్చిన విధంగా ఏడాదికి 15000 అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు ఆగస్టు 15 నుండి మహిళలకు ఫ్రీ బస్సు పథకం అమలు చేస్తే ముందుగా నష్టపోయేది ఆటో కార్మికులేనని గుర్తు చేశారు కావున ఆటో కార్మికులను ప్రత్యేకంగా ఆదుకునేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల హామీల అమలు చేయాలని కోరుచున్నాము. కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో మరింత ఉధృతంగా, విస్తృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, విజయ్, మహేష్,శివ,రవి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని

# తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూలు సిటీ : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి గారు, మరియు కమిటీ సభ్యులైన శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్ లు కలిసి మంగళవారం నాడు కర్నూలు బుధవారపేట నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. ఆశ్రమంలోనీ పిల్లలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీసిపిఓ శారద మరియు పద్మ డిస్ట్రిక్ట్ ప్రొబేషనరీ ఆఫీసర్ దివాకర్ పాల్గొన్నారు.అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెవెంకట శేషాద్రి ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశు భ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి



తెలుసు కొన్నారు . వసతి గృహానికి సంబంధించిన రిజిస్టర్ లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని పట్టణ వసతి గృహ నిర్వాహకురాలి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకటరమణ, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొనారు.

## భక్తి ఉత్తమ సంస్కారములను కలిగిస్తుంది

### - డాక్టర్ మల్లు వేంకట రెడ్డి



ఎమ్మిగనూరు : భక్తి ఉత్తమ సంస్కారములను కలిగిస్తుందని, సంస్కారవంతమైన సమాజం సుఖశాంతులతో జీవిస్తుందని, అందుకు ప్రతి ఒక్కరు బాల్యంనుండే భక్తి భావనలను అలవరచాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, చల్ల కూల్లూరు గ్రామంలోని శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమానికి ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం సి. తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి శాంతమ్మ, యం.మాధవ స్వామి, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హార్మోనిస్టు నారాయణదాసు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, బి.నర్సప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు రామాంజనేయులు, రాముడు, జయ రాముడు, దామోదర్ నాయుడు, మహేశ్, వీరేశ్, కొండన్నతో పాటు భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు.



కర్నూలు :పొలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం శాసనసభ్యులు, తెలుగు చలనచిత్ర నటులు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా ఈ రోజు ఉదయం 10 గంటలకు నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పేరపోగు రాజు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం, ఎం. డి. ఓ మీటింగ్ హాల్ నందు రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమంలో భాగంగా అభిమానులు ఏర్పాటి చేసిన కేక్ ను నాయకులు కట్ చేయడమైనది. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, కె.డి.సి.సి.బి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, హనుమంతరావు చౌదరి, ముఖ్యులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వందమంది బాలకృష్ణ అభిమానులు రక్త దానం చేయడం జరిగింది



## అమలాపురం గ్రామంలోకిషోరివికాసం

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమము.

(టిడిపి మండల అధ్యక్షులు రొడ్డ రవిబాబు ఆధ్వర్యంలో)

(అమలాపురం గ్రామంలో ఒక ఆణిముత్యం వెలిసింది)



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం అమలాపురం గ్రామములోని చిత్రాల లక్ష్మీనారాయణ చిత్రాల శ్రీ లక్ష్మీ గారి పుత్రిక సి అహల్య మరో ఆణిముత్యం అమలాపురం గ్రామంలో వెలిసింది ప్రతిభా అవార్డు సోమవారం అనగా 9 /6/ 2025 వ తేదీన కలెక్టర్ రాజకుమారి గనియా.చేతుల మీదుగా డిపౌస్కూల్ విద్యార్థి చిత్రాల అహల్యకు ప్రతిభ అవార్డు ఎంతో ఘనంగా మెడల్స్ కూడా అందుకున్నారు అందులో భాగంగా ఈరోజు అనగా 10/6/2025 అమలాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎన్ రాజు.చేతుల మీదుగా ఎంతో ఘనంగా ఉత్సాహంగా శ్రీ అహల్య ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థికి సన్మానం చేయడం జరిగింది. అందులో భాగంగా కృష్ణాపురం. సచివాలయం పిఎస్ మేడం గారు నాగలక్ష్మి అదేవిధంగా సిద్దాపురం పిఎస్ విజయ్ కుమార్ విద్య కమిటీ చైర్మన్ మల్లయ్య .ప్రతిభ అవార్డు అందుకున్న అహల్య విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్స్.:- వై బుజ్జి .పి కళావతి. ఆర్ విజయమ్మ .జి మేరీ మణి కుమారి. ప్రతిభ అవార్డు అందుకున్న ప్రత్యేకంగా విద్యార్థికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కిషోరి బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచిన

# సాక్షి మీడియాను రద్దు చేయాలి.

(మీడియా సాక్షి కృష్ణంరాజు. కొమ్మినేని శ్రీనివాస రావుల పై చర్య తీసుకోవాలి).



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోనీ తెలుగుదేశం పార్టీ మహిళలు మహిళా కార్యకర్తలు స్థానిక పాత బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి తరంతరం అక్కడినుండి ర్యాలీ చేసుకుంటూ గౌడు సెంటర్ నందు మరియు నందమూరి తారక రామారావు సర్కిల్ నందు ర్యాలీ చేయడం జరిగింది.రాష్ట్ర మహిళల ఆత్మగౌరవాన్ని కించపరించిన జగన్ మీడియా “సాక్షి”, పత్రికను రద్దు చేయాలని మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మీడియా “సాక్షి”కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై చట్టరీత్యచర్యలు తీసుకోవాలని నిరసిస్తూ.. పెద్ద నినాదాలతో తెలుగుదేశం మహిళా కార్యకర్తలు తెలుగుదేశం మహిళా అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో భారీ ఎత్తున మహిళలు, మహిళా సంఘాలు, తెలుగు మహిళలతో కలసి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

## మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

## ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

## ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెళ్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని “బాత్ సాంగ్” వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. దయానా కిడ్స్ షో: కిడ్స్ దయానా షోలో చిన్న అమ్మాయి దయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో

## పలువురికి జైలు శిక్ష ఎస్ఐ రవీంద్రారెడ్డి



గిద్దలూరు : ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండల పరిధిలో ఈరోజు మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఐదుగురుని గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ %ఎ%క్లాస్ న్యాయమూర్తి కె భరత్ చంద్ర డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన అయిదు గురిలో ముగ్గరికి 10,000/-రూపాయలు చొప్పున జరిమానా విధించడంతో పాటు ఒకరికి రెండు రోజులు మరియు మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష విధించారు. అలాగే ఆరు నెలల వరకు ఎలాంటి వాహనాలు నడపకుండా లైసెన్స్ ను రద్దు చేస్తూ న్యాయమూర్తి ఈరోజు తీర్పు వెల్లడించారు... ఎస్ వి రవీంద్రారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బేస్తవారిపేట...

## నంద్యాల జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్

## పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించిన

(కె ..వి .కె .స్టేడియం క్రీడాకారులు : పస్విల్ మున్నా)




ఆత్మకూరు : కోవెలకుంట్ల లో జరిగిన నంద్యాల జిల్లా సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో ఆత్మకూర్ స్టేడియం తరపున బాక్సింగ్ శిక్షణ నేర్చుకుంటున్న విద్యార్థులు నాలుగు బంగారు పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన వారిలో ఆత్మకూరు కు చెందిన బాక్సింగ్ క్రీడాకారులు యుగేందర్ 44 కేజీ కేటగిరీ లో, మోహన్ కిష్ణసాయి 48 కేజీ కేటగిరీలో శ్రీమన్నారాయణ 55 కేజీ కేటగిరీలో శివకేశవా 35 కేజీ కేటగిరీలో వీళ్ళందరూ ఈ నెల చివర్లో విశాఖపట్నం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజూ స్టేడియం లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి బంగారు మెడల్స్ సాధించడానికి కృషి చేసిన బాక్సింగ్ శిక్షకులు ఉపేంద్రా ను అభినందించారు.స్టేడియం కి అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తున్న శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్.సయ్యద్.అసదుల్లా, ఖోఖో శిక్షకులు మహేబూబ్, పాల్గొన్నారు

## రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ...

(తనకల్లు) : మండల పరిధిలోని తవళం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రైతుల అభ్యున్నతి సాధ్యమవుతుందని అందుచేత 40% సబ్సిడీతో ప్రభుత్వం ఇచ్చే వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నామని కనుక రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం అధికారులను సంప్రదించి సబ్సిడీ వేరుశనగ విత్తనాలను తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తవళం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణప్ప, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, చారుపల్లి కృష్ణారెడ్డి,చిన్ని కృష్ణ, తెలుగు యువత నాయకులు షేక్ మహబూబ్, సచివాయల సిబ్బంది జహీర్, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులు అధికమై...సాగు భారమై!

కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ కాలానికి మద్దతు ధరలు ప్రకటించింది. క్వింటాల్ వరి రూ.2,369గా నిర్ణయించింది. క్రితంసారి కంటే ఇది 69 రూపాయలు ఎక్కువ. అయితే, స్థానికంగా సాగు ఖర్చులు విపరీతంగా ఉంటున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని తెలుగు రాష్ట్రాల అన్నదాతలు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ కాలానికి మద్దతు ధరలు ప్రకటించింది. క్వింటాల్ వరి రూ.2,369గా నిర్ణయించింది. క్రితంసారి కంటే ఇది 69 రూపాయలు ఎక్కువ. అయితే, స్థానికంగా సాగు ఖర్చులు విపరీతంగా ఉంటున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని తెలుగు రాష్ట్రాల అన్నదాతలు వాపోతున్నారు. ఎక్కడికక్కడ సాగు వ్యయాన్ని లెక్కగట్టి, రాష్ట్రాల వారీగా మద్దతు ధరలను ప్రకటించడమే ఈ సమస్యకు సరైన పరిష్కారం. పలు రాష్ట్రాల్లో వరి సాగుకయ్యే ఖర్చులకూ, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరకూ పొంతన ఉండటంలేదు. దాంతో చాలామంది అన్నదాతలు నష్టపోవాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 2024-25లో క్వింటాలు వరి పండించడానికి సుమారు రూ.2,200 ఖర్చు తేలింది. ఎరువులు, పురుగుల మందులు, కూలీల ఖర్చులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. కాబట్టి, ప్రభుత్వం ఖరీఫ్ కాలానికి ప్రకటించిన మద్దతు ధర(రూ.2,369) ఏమాత్రం సరిపోదని, దాన్ని కనీసం రూ.2,700గా నిర్ణయించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని మొత్తం నికర సాగు విస్తీర్ణం 44.5కోట్ల ఎకరాలు. ఇదంతా 127 వాతావరణ మండలాల్లో విస్తరించి ఉంది. పైగా నేలల స్వభావం, సాగు ఖర్చులు, ఉత్పాదకత అంతటా ఒకే రకంగా లేవు. అలాంటప్పుడు పంటలకు ఒకే మద్దతు ధరను వర్తింపజేయడం ఎంతవరకు సబబు? నిజానికి వ్యవసాయమనేది రాష్ట్రాల పరిధిలోని అంశం. వాతావరణం, నేల స్వభావాన్ని బట్టి సాగు ఖర్చు మారిపోతుంటుంది. 2021-22లో ఎకరం విస్తీర్ణంలో వరి సాగుకు అయిన ఖర్చు బిహార్‌లో రూ.21,988 అయితే, తెలంగాణలో అది రూ.45,857గా లెక్క తేలింది. కానీ, ఈ రెండు రాష్ట్రాల రైతులకూ మద్దతు ధర మాత్రం ఒక్కటే!

పాత ధరలతో లెక్కలు

క్వింటాల్ వరి పండించడానికి 2017-18లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,596, తెలంగాణలో రూ.1,456, బిహార్‌లో రూ.1,270 చొప్పున ఖర్చయింది. కానీ, ఆ ఏడాది మద్దతు ధరను మాత్రం రూ.1,550గా ప్రకటించారు. దానివల్ల ఏపీ రైతులు ఎకరానికి రూ.1,074 చొప్పున నష్టపోయారు. బిహార్ రైతులు మాత్రం రూ.3,521 చొప్పున లాభపడ్డారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే- అదే కాలంలో ఎకరానికి ఉత్పాదకత మాత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వరసగా 23, 22 క్వింటాళ్లుగా ఉంటే, బిహార్‌లో మాత్రం 13 క్వింటాళ్లే వచ్చాయి. అంటే, తెలుగు రాష్ట్రాల రైతులు బిహార్‌లో కంటే దాదాపు రెట్టింపు దిగుబడి సాధిస్తున్నా, మద్దతు ధర విషయంలో మాత్రం వారికి అన్యాయం జరుగుతోంది.

# ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్.. భారత్ దగ్గర ఈ తిరుగులేని ఈ ఆయుధం ఉందా?





భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. టర్కీ, ఇతర దేశాల ఆయుధాలపై ఆధారపడటం ద్వారా పాకిస్తాన్ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే భారతదేశం వారి డ్రోన్లన్నింటినీ ధ్వంసం చేసింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ ఏదో మీకు తెలుసా? భారతదేశానికి అంత నమ్మదగిన ఆయుధం ఉందా? భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్ %మీు%9 రీపర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.

**ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 9 రీపర్ డ్రోన్:**

9 రీపర్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్‌గా పరిగణిస్తారు. దీనిని అమెరికా నిర్మించింది. శత్రువును పర్యవేక్షించడానికి, గూఢచర్యం చేయడానికి, దాడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ డ్రోన్ చాలా ఎక్కువసేపు, చాలా ఎత్తులో ఎగురుతుంది. అదనంగా ఇది రహస్యంగా, ఖచ్చితత్వంతో శత్రు స్థానాలపై దాడి చేయగలదు. అమెరికాకు చెందిన %మీు%-9 రీపర్ డ్రోన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్‌గా పరిగణిస్తారు. 9 రీపర్‌ను అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. ఈ డ్రోన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దాని శక్తి, పరిధి. 9 రీపర్ దాదాపు 1900 కి.మీ. విమాన పరిధిని కలిగి ఉంటుంది. 50,000 అడుగుల ఎత్తులో ఎగురుతుంది. దీని వేగం గంటకు దాదాపు 482 కిలోమీటర్లు. ఈ డ్రోన్ ఒకేసారి 1800 కిలోల ఇంధనంతో ఎగురుతుంది. అలాగే 1700 కిలోల ఆయుధాలను కూడా మోసుకెళ్లగలదు.

**దీనిని ఎలా నియంత్రిస్తారు?**

9 రీపర్‌ను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు నేలపై కూర్చుని వీడియో గేమ్ లాగా నియంత్రిస్తారు. దీని పొడవు 36.1 అడుగులు. రెక్కల వెడల్పు 65.7 అడుగులు, ఎత్తు 12.6 అడుగులు. దీని బరువు దాదాపు 2223 కిలోగ్రాములు. దీనికి 7 కఠినమైన పాయింట్లు ఉన్నాయి. ఇది 4 114 హెల్‌ఫైర్ క్షిపణులతో సాయుధమైంది. ఇవి ఖచ్చితమైన గాలి నుండి భూమికి దాడులను నిర్వహిస్తాయి. దీనితో పాటు, ఇది రెండు 12 పావ్‌వే లేజర్ గైడెడ్ బాంబులతో కూడా అమర్చబడి ఉంటుంది. ఈ ఆయుధాలు దానిని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

**భారత్ వద్ద ఈ డ్రోన్ ఉందా?**

అయితే ఈ డ్రోన్ భారత్ వద్ద ఉందా? మున్ముందు అవును అనే చెప్పొచ్చు. ఎందుకంటే 9 రీపర్ డ్రోన్ కోసం భారతదేశం అమెరికా మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.34,500 కోట్లు. డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తు కోసం భారతదేశంలో ఒక ప్రత్యేక సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.

# తత్కాల్ టిక్కెట్లు బుక్ కావడానికి సులభమైన మార్గాలేంటో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తాయి. పండుగల సమయంలో రైలులో ప్రయాణికుల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. మీరు ధృవీకరించబడిన టికెట్ పొందడానికి చాలా కష్టపడాల్సి రావచ్చు. కన్ఫర్మ్ టికెట్ పొందడానికి మీకు తత్కాల్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. కానీ తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం కూడా అంత సులభం కాదు. కానీ చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు ఇతరులకన్నా చాలా వేగంగా తత్కాల్ టిక్కెట్లను (తత్కాల్ రైలు టికెట్ నిర్ధారించండి) బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు చాలా సులభంగా కన్ఫర్మ్ టికెట్ పొందుతారు.

**మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయండి**

రైలులో తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకునే ముందు మీరు మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయాలి. తత్కాల్ బుకింగ్‌లో, మీకు సరైన సమయం 1-2 నిమిషాలు దొరకదు. అటువంటి పరిస్థితిలో ఈ సమయంలో మీ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుంటే కష్టం అవుతుంది.

**లాగిన్ అవ్వడానికి సరైన సమయం ఏది?**

తత్కాల్ బుకింగ్ చేయడానికి మీరు సరైన సమయంలో లాగిన్ అవ్వాలి. %ూజ% కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే స్లీపర్ కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. బుకింగ్ ప్రారంభానికి 2-3 నిమిషాల ముందు మీరు లాగిన్ అవ్వాలి.

**మాస్టర్ జాబితాను సిద్ధం చేయండి**

తన కస్టమర్లకు మాస్టర్ లిస్ట్ అనే ప్రత్యేక ఫీచర్‌ను అందిస్తుంది. దీనిలో వారు బుకింగ్ చేసే ముందు ప్రయాణీకుల అన్ని వివరాలను పూరించవచ్చు. ఇది బుకింగ్ సమయంలో మీ సమయాన్ని చాలా ఆదా చేస్తుంది.

**చెల్లింపును ఉపయోగించండి**

తక్షణ బుకింగ్ సమయంలో మీరు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌కు బదులుగా ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. ఇది మీ సమయాన్ని ఆదా చేస్తుంది.



**టికెట్స్ పొందే అవకాశం:**

మీరు రెండు నగరాల మధ్య ప్రయాణించవలసి వస్తే ఈ స్టేషన్ల మధ్య రైళ్లలో దూర ప్రయాణ రైళ్ల కంటే టిక్కెట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని గుర్తించుకోండి. బుకింగ్ సమయానికి ముందు తత్కాల్ టిక్కెట్లు పొందడానికి ఎక్కువ అవకాశం ఉన్న రైళ్లను మీరు ఎంచుకోవాలి.

# ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

**మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:**

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

**పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:**

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

**కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ**

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

**అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:**

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీ% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:**

జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

# ఏసీ కంప్రెసర్ ఎందుకు పేలుతుంది..? ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. లేకుంటే బ్లాస్టింగే!

ఈ రోజుల్లో వేడి ఎక్కువయ్యే కొద్దీ ఏసీ వాడకం అంతగా పెరుగుతోంది. దీనితో ఎయిర్ కండిషనర్లకు సంబంధించిన సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏసీ కంప్రెసర్ పేలుడు కారణంగా కూడా చాలా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.

**ఏసీ విషయంలో జాగ్రత్తలు అవసరం:**

ఎయిర్ కండిషనర్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కొంచెం అజాగ్రత్తగా ఉన్నా %ూజ% బ్లాస్ట్ అయ్యే ప్రమాదం ఉంది. నిజానికి, ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువును సరిగ్గా నిర్వహించకపోతే అది పనిచేయకపోవడం సర్వసాధారణం. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెద్ద సమస్యగా మారవచ్చు. ప్రాణాలు పోయే సంఘటనలు కూడా జరగవచ్చుంటున్నారు.

**కంప్రెసర్ ఎందుకు పేలుతుంది?**

ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ పేలడం అనేది ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి కారణమయ్యే తీవ్రమైన సంఘటన. ఇది సాధారణంగా కొన్ని తప్పులు, అజాగ్రత్త కారణంగా జరుగుతుంది. దీనిని నివారించడానికి సరైన సంరక్షణ, నిర్వహణ చాలా ముఖ్యమని ఏసీ టెక్నీషియన్స్ చెబుతున్నారు. కంప్రెసర్ పగిలిపోవడానికి ఇవి కొన్ని కారణాలు కావచ్చు.

**వేడెక్కడం:** కంప్రెసర్ బ్లాస్ట్ కావడానికి అధిక ఉష్ణోగ్రత ఒక ప్రధాన కారణం కావచ్చు. కంప్రెసర్ నిరంతరం అధిక ఉష్ణోగ్రత వద్ద నడుస్తుంటే, అగ్ని ప్రమాదం లేదా పేలుడు సంభవించే అవకాశాలు పెరుగుతాయి.

**నిర్వహణలో నిర్లక్ష్యం:** ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయకపోవడం మరియు నిర్వహించడం వల్ల కంప్రెసర్‌లో దుమ్ము, ధూళి మరియు ఇతర శిధిలాలు పేరుకుపోతాయి, ఇది కంప్రెసర్‌పై ఒత్తిడిని పెంచుతుంది మరియు అది విఫలమయ్యేలా చేస్తుంది.

**గ్యాస్ లీకేజ్:** కంప్రెసర్‌లో రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజ్ కావడం వల్ల కూడా పేలుడు సంభవించవచ్చు. లీకేజీ ఉంటే గ్యాస్ పీడనం అసాధారణంగా మారవచ్చు. ఇది కంప్రెసర్‌కు నష్టం కలిగించవచ్చు.

**వోల్టేజ్ హెచ్చుతగ్గులు:** తరచుగా వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ పనితీరును ప్రభావితం చేస్తాయి. దానిని దెబ్బతీస్తాయి. ఇది చివరికి పేలుడుకు దారితీయవచ్చు.

**కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం:** కంప్రెసర్ కోసం కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం వల్ల కూడా ఓవర్ హీటింగ్, బ్లాస్ట్ సంభవించవచ్చు.

**కంప్రెసర్ బ్లాస్ట్‌ను నివారించడానికి మార్గాలు:**

**క్రమం తప్పకుండా సర్వీస్, నిర్వహణ:** మీ క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. ఇది కంప్రెసర్ శుభ్రపరచడం మంచిది. ప్రతి 6 నెలలకు లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఒక ప్రొఫెషనల్ చేత సర్వీస్ చేయించుకోండి.

**సరైన వోల్టేజ్ ఉండేలా చూసుకోండి:** వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ దెబ్బతినకుండా నిరోధించడానికి వోల్టేజ్ స్టెబిలైజర్‌ను ఉపయోగించండి.

**వోల్టేజ్ చెకింగ్:** వోల్టేజ్‌ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోండి.

**గ్యాస్ లీకేజీని తనిఖీ చేయండి:** రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజీని



ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోండి. ఏదైనా లీకేజీ సంభవిస్తే, వెంటనే దాన్ని మరమ్మతు చేయండి. సర్టిఫైడ్ టెక్నీషియన్ నుండి మాత్రమే గ్యాస్ రీఫిల్లింగ్ చేయించుకోండి.

**ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ శుభ్రం చేయడం:** ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. ఇది కంప్రెసర్‌పై అదనపు ఒత్తిడిని కలిగించదు. ఇది సరిగ్గా పనిచేస్తుంది

**సరైన వెంటిలేషన్:** కంప్రెసర్, కండెన్సర్ యూనిట్ వేడెక్కకుండా నిరోధించడానికి చుట్టూ సరైన వెంటిలేషన్ ఉందని నిర్ధారించుకోండి. కంప్రెసర్‌ను ప్రత్యక్ష సూర్యకాంతిలో లేదా చాలా వేడిగా ఉండే ప్రదేశంలో ఉంచవద్దు.

**కూలింగ్ ఫ్యాన్‌ను తనిఖీ చేయడం:** కూలింగ్ ఫ్యాన్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది సరిగ్గా పనిచేస్తుందో లేదో నిర్ధారించుకోండి. కూలింగ్ ఫ్యాన్‌లో ఏదైనా సమస్య ఉంటే, వెంటనే దాన్ని రిపేర్ చేయండి.

# మీరు అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటున్నారా? కేవలం రూ.2తోనే చూడొచ్చు!



మీరు కూడా ముఖేష్ అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటే ఇప్పుడు మీ కోరిక నెరవేర్చుకోవచ్చు. అది కూడా కేవలం 2 రూపాయలలోనే. ఇప్పుడు మీరు ముఖేష్ అంబానీ పూర్వీకుల ఇంటిని సందర్శించవచ్చు. గుజరాత్‌లోని చోర్వాడ్‌లో ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్. ఒకప్పుడు ముఖేష్ అంబానీ, అతని కుటుంబం పూర్వీకుల నివాసం. ఇప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ తమ బాల్యాన్ని గడిపిన ప్రదేశం ఇదే. దాదాపు 100 సంవత్సరాల నాటి ఈ ఇంటి ధర దాదాపు 100 కోట్ల రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

**పూర్వీకుల ఇల్లు గుజరాత్‌లో ఉంది:** గతంలో అంబానీ కుటుంబ వ్యక్తిగత నివాసంగా ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్ ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఈ రెండంతస్తుల భవనం గుజరాతీ శైలిని ప్రతిబింబిస్తుంది. ఇంటిలోని ప్రతి మూల అంబానీ కుటుంబం విజయాల కథను చెబుతుంది. దీనికి చెక్కతో చెక్కబడిన కిటికీలు, ప్రాంగణం, అందమైన తోట ఉన్నాయి. ఈ ఇల్లు ధీరూభాయ్ అంబానీ తండ్రి హీరాచంద్ గోర్ధన్‌భాయ్ అంబానీకి చెందినది. అలాగే ఇక్కడి నుండే అంబానీ కుటుంబం తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. 2011 సంవత్సరంలో ఈ ఇంటిని పబ్లిక్ మ్యూజియంగా మార్చారు. ఇక్కడ ధీరూభాయ్ అంబానీ ఛాయాచిత్రాలు, ఆయన జ్ఞాపకాలు, అవార్డులు భద్రపరచబడ్డాయి. అమితాబ్ టియోటియా డిజైన్స్ సహాయంతో ఈ ఇంటిని పునరుద్ధరించారు. సౌర లైట్లు, టేకు కలప, పాత ఫర్నిచర్‌ను కూడా ఇందులో చూడవచ్చు. మీరు కూడా ఈ చారిత్రాత్మక ఇంటిని చూడాలనుకుంటే మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అక్కడికి వెళ్ళవచ్చు. టికెట్ ధర కేవలం రూ. 2 మాత్రమే. ఇక్కడ మీరు అంబానీ కుటుంబం స్ఫూర్తిదాయకమైన కథను కూడా తెలుసుకోవచ్చు. వారి జీవితానికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

# జియో అద్భుతమైన ప్లాన్.. 300% డేటాతో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ ఉచితం




రిలయన్స్ జియో అనేక ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు కూడా సేవలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణ సమయంలో ప్రీమియం సేవలు, కనెక్టివిటీని కోరుకునే వినియోగదారులకు కంపెనీ రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ సరైనది. దాని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు ప్రతి బిల్లింగ్ సైకిల్ కు 300% హై-స్పీడ్ డేటా అందిస్తోంది. వినియోగదారులు ఈ డేటా పరిమితిని మించిపోతే, అదనపు డేటాకు కి రూ.10 రుసుము వర్తిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ 500%వరకు డేటా రోల్‌ఓవర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. తద్వారా వినియోగదారులు వచ్చే నెలలో మిగిలిన డేటాను ఉపయోగించుకోవచ్చు.

**సేవలకు సబ్‌స్క్రిప్షన్**

ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులు రోజుకు 100 %ూమీ%లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఎంపికను పొందుతారు. తద్వారా వారు ఎటువంటి అదనపు రుసుము లేకుండా తమ ప్రియమైనవారితో కనెక్ట్ అయి ఉండవచ్చు. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో నెట్‌ఫ్లిక్స్ (మొబైల్), అమెజాన్ ప్రైమ్ లైట్ (రెండు సంవత్సరాల పాటు) సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. తద్వారా వినియోగదారులు చాలా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో జియోటీవీ జియో సినిమా, జియోక్లౌడ్ వంటి సేవలకు యాక్సెస్ కూడా చేర్చబడింది. తద్వారా వినియోగదారులు లైవ్ టీవీ, సినిమాలు, క్లౌడ్ స్టోరేజ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

**విదేశాలకు వెళ్ళేటప్పుడు మీకు చాలా ప్రయోజనాలు లభిస్తాయి:**

అంతర్జాతీయంగా ప్రయాణించే వినియోగదారుల కోసం ఈ ప్లాన్‌లో 5% హై-స్పీడ్ డేటా, 500 నిమిషాల కాలింగ్ ఉన్నాయి. వినియోగదారులు 1%డేటా, 300 నిమిషాల కాలింగ్ పొందుతారు. విదేశాలకు ప్రయాణించేటప్పుడు కూడా కనెక్ట్ అయి ఉండాలనుకునే ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. జియో రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ 5% నెట్‌వర్క్‌లలో అపరిమిత డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. స్ట్రీమింగ్, గేమింగ్, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది.

# మీ ఫోన్‌లో 1930 నంబర్‌ను సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?




నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కొన్నిసార్లు ఒకరి బ్యాంకు ఖాతా నుండి డబ్బు మాయమవుతుంది. అలాగే మరికొన్నిసార్లు లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతారు. అలాంటి సమయాల్లో చాలా మందికి వెంటనే ఏమి చేయాలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో కూడా తెలియదు. ఈ సమస్య నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం 1930 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభించింది. ప్రజల సౌలభ్యం కోసం ఈ నంబర్ 24 గంటలూ, వారంలో 7 రోజులూ చురుకుగా ఉంటుంది. ఈ నంబర్ ద్వారా మీపై ఆర్థిక మోసం కేసును ఎలా నమోదు చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**1930 సంఖ్య ఏమిటి?**

1930 అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించింది. ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసం గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చు. ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారు.

**1930 నంబర్‌కు ఎప్పుడు డయల్ చేయాలి?**

మీ బ్యాంక్ ఖాతా నుండి అకస్మాత్తుగా డబ్బు తీసివేసినప్పుడు, మీకు తెలియనప్పుడు మీరు ఈ నంబర్‌కు డయల్ చేయాలి. నకిలీ %ూ% లేదా కాల్ ద్వారా మోసం జరగవచ్చు. ఎవరో వీడియో కాల్ చేసి మిమ్మల్ని బెదిరించి డబ్బులు అడిగి ఉండవచ్చు. ఏదైనా వెబ్‌సైట్ లేదా లింక్ ద్వారా మోసం జరుగుతుంది. మీరు సైబర్ మోసానికి గురయ్యారని మీకు అనిపించిన వెంటనే వెంటనే 1930 కు కాల్ చేయండి.

**ఏ సమాచారం ఇవ్వాలి?**

కాల్ చేసిన తర్వాత మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జరిగిన మోసం వంటి మీ ప్రాథమిక వివరాలను అందించాలి. దీనితో పాటు, పోర్టల్‌లో మీ కేసును ఆన్‌లైన్‌లో నివేదించాలని కూడా కేంద్రం సలహా ఇస్తోంది. మీరు ఈ పోర్టల్‌లో కూడా మీ ఫిర్యాదును సులభంగా నమోదు చేయవచ్చు.

# ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్.. దేశంలో అత్యధిక అమ్మకాలు!



భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో 80 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది.

## యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం,:యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని అశోక్ నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతిరోజు జిల్లా స్థాయిలో యోగా కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా ఆసనాలు, యోగా ఎస్సే, పోస్టర్లు, యోగా పెయింటింగ్, క్విజ్, గ్రూప్ యోగా, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం, సాంగ్, తదితర విభాగాలలో యోగాపై కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని, ఇందులో జూనియర్, యువత, సీనియర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు,పాల్గొన్నారు.

## మీ ఇంట్లో కూడా మహిళా

## ఉందనే విషయాన్ని గ్రహించండి.

మహిళలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు

రాజధాని మహిళలను కించపర్చిన వైసిపికి చెందిన వ్యక్తులను

,సాక్షి ప్రతినిధులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాలను నిలిపేయాలని పుట్టపర్తి లో మహిళలు ర్యాలి

మద్దతు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి : అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైసిపి నేతలకు సూచించారు. ప్రతి ఇంట్లో మహిళను ఏ విధంగా గౌరవిస్తామో ఆదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను తమ ఇంటి ఆడ బిడ్డలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరావతి మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాల్లో కోట్లాది ప్రజలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన సాక్షి ప్రతినిధులు ,వాటిని ప్రోత్సహించిన సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్టపర్తి మున్సిపాలిటీలో వందలాది మంది మహిళలు ,టీడీపీ అనుబంధ సంఘాల మహిళా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ర్యాలీ చేస్తున్న మహిళలకు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, హిందూ మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి లో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య గా అభివర్ణించారు. జగన్ సతీమణి భారతి గారు కూడా ఒక మహిళా అదే ప్రాంతంలో నివాసం ఉన్నారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైసిపి నేతలకు సూచించారు. మహిళలను ప్రతి ఒకరు గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఏ పార్టీలో మహిళలు ఉన్నా వారిని గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ఇంట్లో కూడా మహిళలు , అడ బిడ్డలు ఉన్నారు అనే విషయాన్ని ప్రతి మనిషి గుర్తు పెట్టుకోవాలి. నోరు ఉందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. మహిళలపై కించపరిచే విధంగా వ్యాఖ్యలు సాక్షి ప్రతినిధులు, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళల ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపైన ,సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పద్మ, అయిషా, భాగ్య, ఆశ, మాబు, ప్రతిభ, సాయి లీల, జ్యోతి, స్నేహలత, లక్ష్మీ కుమారి, రాధమ్మ, బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోదమ్మ, జిల్లా మండలం మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మహిళా లోకాన్ని కించపరిచి ఇంకా సమర్ధించుకుంటున్నారా

కొమ్మినేని, కృష్ణం రాజు, సజ్జల వ్యాఖ్యలపై మహిళా లోకం ఆగ్రహం

రాప్తాడు నియోజకవర్గ మహిళల నిరసన కార్యక్రమం

జగన్ రెడ్డి, భారతీ రెడ్డిలు క్షమాపణ చెప్పి తీరాల్సిందేనన్న మహిళలు






రాప్తాడ్ : అమరావతి వేశ్యల రాజధాని అంటూ నీచమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. ఇంకా దానిని సమర్ధించుకుంటున్నారంటూ సజ్జల రామకృష్ణారెడ్డి పై రాప్తాడు నియోజకవర్గ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని మహిళల శీల హననం గురించి సాక్షి మీడియాలో చర్చ జరపడమే కాకుండా ఆ చర్చను సమర్ధించుకుంటున్న తీరుకు నిరసనగా అనంతపురం రూరల్ పరిధిలో తెలుగుదేశం మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. సాక్షి ఛానల్ ను, సాక్షి పత్రికను తక్షణమే మూసివేయాలంటూ కళ్యాణదుర్గం రోడ్డులోని నరిగమ్మ దేవస్థానం నుంచి మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగు మహిళలు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగు యువత, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాజా హొటల్ వరకు ఈ నిరసన ప్రదర్శన సాగింది. రోడ్డుపై సాక్షి ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాప్తాడు తెలుగు మహిళలు మాట్లాడుతూ అమరావతి రాజధాని పట్ల, రాజధాని ప్రాంతంలో ఉన్న మహిళల పట్ల దుర్భాషలాడటమే కాకుండా ఇంకా దాని గురించి సమర్ధించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఛానల్ లో ఇంతనీచంగా మాట్లాడుతుంటే.. దాని యజమానులైన భారతీ రెడ్డి, జగన్ రెడ్డిలు ఇప్పటి వరకు ఖండించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్ట్ చేశారని.. విశ్లేషకుడంటూ చెప్పుకునే కృష్ణంరాజును వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. వారు చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్ని అవమానపరచడమేనన్నారు. ఇలా మాట్లాడటమే కాకుండా సజ్జల రామకృష్ణారెడ్డి రాక్షసులంటూ మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. అమరావతి ప్రాంతంపై జగన్ రెడ్డి మొదటి నుంచి విషం చిమ్ముతున్నారు.. అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేయించారన్నారు. దీనిపై భారతీ, జగన్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. అలాగే సాక్షి మీడియాను పూర్తిగా బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు.....

## సాక్షి పై ప్రజా సంఘాల నిరసనాగ్రహం

అమరావతి ప్రాంత మహిళలపై వ్యాఖ్యల మీద పెద్ద ఎత్తున నిరసన

టవర్ క్లాక్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన

సాక్షిని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాల్సిందేనన్న నాయకులు



అనంతపురం : అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో సాక్షికి వ్యతిరేకంగా నిరసనాగ్రహాలు కొనసాగుతున్నాయి. అనంతపురంలో ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున సాగింది. నగరంలోని టవర్ క్లాక్ వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ వద్ద బైఠాయించి సాక్షి పత్రికలను దహనం చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి డిబేట్లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యతా సంస్కారం లేని ఒక వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే సీనియర్ జర్నలిస్టుగా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు ఎందుకు ఖండించలేదని వారు నిలదీశారు. కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యల మీద సాక్షి పత్రిక నడుపుతున్న భారతీ రెడ్డి తో పాటు జగన్ రెడ్డిలు కూడా దీనికి క్షమాపణ చెప్పాలన్నారు. అమరావతి ప్రాంతం మీద మొదటి నుంచి ఏదో ఒక రకంగా కుట్రలు పన్నుతున్నారని ఇప్పుడు ఏకంగా మహిళలను కించపరిచే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి పైశాచికానందానికి నిదర్శనం అన్నారు. దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన అమరావతిని ఈ స్థాయిలో కించపరుస్తున్నారంటే వీరికి సభ్యత సంస్కారం ఉందా అని నిలదీశారు. వెంటనే సాక్షి పత్రికను, టీవీని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, విద్యార్థి సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ధ్యేయం.

ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా

బ్లాక్ హెల్త్ యూనిట్, తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం.

వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఆరోగ్య రంగానికి ఎన్డీఏ

ప్రభుత్వం ప్రాణం పోస్తోంది.

డయాగ్నోస్టిక్ పరికరాల

కొనుగోలు ద్వారా వైద్య సేవల మెరుగుదల.

ధర్మవరం నియోజకవర్గం నా కుటుంబం.

ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా, సమర్థవంతంగా

సేవలందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను.

రాష్ట్ర విద్య, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.





ధర్మవరం రూరల్ :ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రెండు ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండల కేంద్రంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ మరియు తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ......, మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 168 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకంగా రెండు యూనిట్లను కేటాయించడం ప్రభుత్వ బాధ్యతాయుతమైన దృక్పథానికి నిదర్శనమన్నారు. అలాగే, ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందించేందుకు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించబడింది. ఈ కార్యాలయం ద్వారా ప్రజల ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని, రెవెన్యూలో పారదర్శకత మరింత పెరుగుతుందని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి గత వైసీపీ పాలనను విమర్శిస్తూ, వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కానీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన, బీజేపీల సహకారంతో ఏర్పడిన ప్రభుత్వం, హామీలను అమలు చేస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తోంది. ఇది ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ఆరోగ్యరంగంలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2600 మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించినట్లు, త్వరలోనే మరో 8000 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నదని మంత్రి వెల్లడించారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని వైద్యసంస్థల్లో ఉపయోగించే డయాగ్నోస్టిక్ సామగ్రిలో 3200 ఐటెమ్స్, అందులో 6 సిటీ స్కానర్లు కూడా, ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కర్నూలులో రూ.24 కోట్ల వ్యయంతో లీనాక్స్ పరికరం సహాయంతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా క్యాన్సర్ చికిత్సను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విలేజ్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి 3,336 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాగుతున్నాయని అన్నారు. తాడిమర్రి మండల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. వేసవి ప్రణాళికలో భాగంగా మండలంలో 10 కొత్త బోర్లు వేసినట్లు, రూ.3 కోట్ల వ్యయంతో 87 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు, చిత్రావతి జలాశయం ముంపు బాధితులకు రూ.9.5 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. అలాగే శివంపల్లి మరియు పినదరి గ్రామాల్లో ఆరో ప్లాంట్లు ఏర్పాటు చేయడం, తాడిమర్రి బాలుర వసతిగృహ మరమ్మతులకు రూ.14 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గం నా కుటుంబం లాంటిది. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా, సమర్థవంతంగా సేవలందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేయడమే నా ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ ఫైరోజు బేగం, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రంగారావు, డివై.డిఎంహెచ్ఓ సెల్వి సల్మాన్, డాక్టర్స్ హరిత, గోవర్ధన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలి:

### జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగర శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి ఎన్ సీ సీ క్యాంప్ లో మంగళవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన మాజీ సైనికులు, ఎన్ సీ సీ బాలికలు, ఎన్ సీ సీ కల్నల్, ఆర్మీ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు..

అనంతపురం,: ప్రతి ఒక్కరూ యోగాను వారి వారి దైనందిక జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుని నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవితాన్ని గడపడానికి ప్రయత్నం చేయాలని ఉమ్మడి అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు.నెల 21 న నిర్వహించనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి. ఆదేశాల మేరకు నగర శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి ఎన్ సీ సీ క్యాంప్ లో మంగళవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. యోగాంధ్ర ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్ స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి, ఆరోగ్యకర దేశాభివృద్ధికి సోపానంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ క్యాంపెయిన్ ను గత నెల 21 నుండి చేపట్టి ఈ నెల 21 న ముగుస్తుందని, ఇందులో భాగంగా జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి యోగాంధ్ర పై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి. జారీ చేసిన షెడ్యూలు ప్రకారం మంగళవారం ఉదయం బ్రాహ్మణ పల్లిలో ఉన్న 6 ఆంధ్ర గర్ల్స్ ఎన్ సీ సీ బెటాలియన్ కల్నల్ రోడ్రిగ్స్ అనుమతితో, నోడల్ అధికారి డీఎంహెచ్ఓ డా. ఈ. బి. దేవి, యోగా మాస్టర్ల సహకారంతో దాదాపు 350 మంది ఎన్ సీ సీ బాలికలు, ఎన్ సీ సీ ఆర్మీ అధికారులు, మాజీ సైనికులకు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పి. తిమ్మప్ప అన్నారు.దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ఎంతో క్లిష్టతరమైన పరిస్థితులలో విధులు నిర్వహించి రిటైర్ అయి క్రమశిక్షణతో కూడిన వ్యాయామం, యోగాతో ఆరోగ్యంగా జీవిస్తున్న మాజీ సైనికులను ఆదర్శంగా తీసుకొని ఎన్ సీ సీ విద్యార్థులు క్యాంపులో ఇస్తున్న క్రమశిక్షణతో కూడిన ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణకు యోగ సాధన ను కూడా జోడించి మెంటల్ ఫిట్నెస్ పొంది సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదిగి మన అమర జవాన్ మురళి నాయక్ లాంటి ఆర్మీ జవాన్ల ను స్ఫూర్తిగా తీసుకొని ఆర్మీ లో చేరి దేశానికి సేవ చేయాలని సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ఎన్. సీ. సీ. విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎన్ సీ సీ 6 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కల్నల్ ఎల్.డి. రోడ్రిగ్స్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం, సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్ సీ సీ క్యాడెట్స్, మాజీ సైనికుల కోసం తమ క్యాంప్ లో యోగాంధ్ర నిర్వహించడం అభినందనీయమని, ఎన్ సీ సీ శిక్షణలో యోగాను కూడా ప్రోత్సహిస్తామని కల్నల్ అన్నారు. తమ క్యాంపులో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా సైనిక సంక్షేమ అధికారికి, డీఎంహెచ్ఓ లకు కల్నల్ రోడ్రిగ్స్ అభినందనలను తెలిపారు.డీఎంహెచ్ఓ డా. ఈ. బి. దేవి మాట్లాడుతూ స్ట్రెస్ వల్ల యువత ఎక్కువగా సైకోసోమాటిక్ వ్యాధులకు గురవుతున్నారని అందువల్ల ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగా ను సాధన చేసి జీవన శైలి వ్యాధులను దూరం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్రను ప్రతి శాఖ సమన్వయంతో జిల్లా అంతటా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.అనంతరం, బ్రహ్మకుమారీస్ యోగా మాస్టర్ రఘునాథ్, స్వామి వివేకానంద యోగా కేంద్రం యోగా మాస్టర్ ఎం.రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన యోగాంధ్ర ఆసనాలు, ప్రాణాయామ, ధ్యానం కార్యక్రమంలో 350 మంది మాజీ సైనికులు, ఎన్ సీ సీ బాలికల క్యాడెట్స్ , జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, కల్నల్ రోడ్రిగ్స్,డిఎంహెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఎన్ సీ సీ అధికారులు కెప్టెన్ శారద, సంగీత శశికళ, లెఫ్టినెంట్ జైను బేగం, తోట నాగేంద్ర ప్రసాద్, కూడేరు మెడికల్ ఆఫీసర్ డా. ఉషా , సైనిక సంక్షేమం కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా , అనిల్, హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ గంగాధర్, ఆయుష్ శాఖ సిబ్బంది లాల్యా నాయక్, తదితరులు పాల్గొని యోగాసనాలు వేసి యోగాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## పుట్టపర్తి అభివృద్ధి కోసం మనమంతా కలసి కట్టుగా పనిచేద్దాం

ప్రజలకు ఉపయోగం లేని సమావేశాలు పెట్టడం ఎందుకు?

అర్థాంతరంగా కౌన్సిల్ సమావేశం రద్దు

పుట్టపర్తి మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర క్లాస్

సత్యసాయి బాబా 100 వ జయంతిని

అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం

వాటికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయండి.

స్థానిక ప్రజా ప్రతినిధుల

ఆమోదంతోనే పనులు ఆమోదం తప్పనిసరి

సమస్యలు పునరావృతం అయితే సహించను.

మున్సిపల్ కార్మికుల పనితీరును మెరుగుపరచాలని ఆదేశం

శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య పనితీరు

సక్రమంగా లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే

పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో

అధికారులపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం

పుట్టపర్తి అభివృద్ధికి 1 కోటి రూపాయలు నిధులు ఇచ్చిన జాయ్

లూకాస్ జ్యూవెలరీ కంపెనీ ప్రతినిధులకు ప్రజల

తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు




పుట్టపర్తి : పుట్టపర్తి పట్టణాభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ,ప్రభుత్వ మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత మున్సిపల్ సమావేశాల్లో ప్రజల సమస్యలపై చర్చించిన అంశాలు పరిష్కారం కానప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడని సమావేశాలు పెట్టీ కాలాన్ని వృధా చేయడం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పొందుపరిచిన అజెండా అంశాలు తమకు తెలియకుండా పెట్టడం మంచిది కాదని పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా అజెండా పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పాలకవర్గం మెజార్టీ సభ్యుల అంగీకారం ప్రకారం కౌన్సిల్ సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతూ ఉండడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తో పాటు మున్సిపల్ పాలకవర్గం తీవ్ర అలసత్వం వల్ల పుట్టపర్తి అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని భావించామన్నారు. ఈ పాలకవర్గ అలసత్వంతో పాటు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత ఉందని సూచించారు. బాబా జయంతి వేడుకలకు సరైన ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు తదితర పనుల ఆమోదం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్లాలని మున్సిపల్ అధికారులకు , పాలకవర్గానికి సూచించారు. ఇకపై పుట్టపర్తి లోని ఆయా వార్డుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధుల ఆమోదంతోనే అభివృద్ధి పనులు అజెండాలో చేర్చాలని తెలిపారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన అంశాలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపై మున్సిపల్ ఇంజనీర్ స్వాతి ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి తిరిగి పునరావతమైతే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉన్నాయని వీటి పనితీరు మెరుగుపరచాల్సిన బాధ్యత మున్సిపల్ కార్మికులపై ఉందన్నారు. వీటిపై పర్యవేక్షణ లోపించడం వల్ల పారిశుధ్యం పనులు సక్రమంగా అమలు కావడంలేదని ఇందుకు శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య బాధ్యత వహించాలని పేర్కొన్నారు. పుట్టపర్తి శానిటరీ ఇన్స్పెక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్రంగా మందలించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు పుట్టపర్తి నగరానికి వచ్చే రహదారులన్నీ గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పుట్టపర్తి పడమర గేటు వైపు రహదారి వెంటనే మరమ్మతులు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన రహదారులతో పాటు కాలనీలో వీధిలైట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టపర్తి రహదారుల్లో ఉన్న డివైడర్లకు రంగులు వేయించాలని తెలిపారు. పుట్టపర్తి లో పారిశుధ్యం సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులు ఆ ప్రాంతంలోని రహదారుల పనుల మరమ్మతులు చేపట్టి పుట్టపర్తిని సుందరికరణ పట్టణంగా తీర్చిదిద్దాలని సూచించారు.చిత్రావతి రోడ్డు హారతి ఘాట్, కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జ్ సమీపంలో ఇంకా గుర్తించిన ప్రాంతాల్లో మరుగుదొడ్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సూచించారు. కొన్నిచోట్ల మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటికి తాళం వేసి నిరుపయోగంగా ఉంచడాన్ని ఆ శాఖ అధికారులను తీవ్రంగా మందలించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు పోయిందని తెలిపారు. బాబా వేడుకలు మరో నాలుగు మాసాలలో ఉన్నాయని పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి సుమారు 10 లక్షల మందికి పైగా బాబా భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని తెలిపారు. ఆ జనాభా కు సరిపోయే విధంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పుట్టపర్తి మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పుట్టపర్తి అభివృద్ధి కోసం రూ.105 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ కి ,జిల్లా కలెక్టర్ చేతన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బాబా శత జయంతి ఉత్సవాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వారి సూచన మేరకు అభివృద్ధి పనులు చేపట్టే విధంగా అధికారులు ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి , లక్ష్మీపతి ,కౌన్సిలర్లు వెంకటరమణ ,నాగమణి ,జయప్ప , టిడిపి కౌన్సిలర్లు పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా చిత్రం

## ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది.

దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతంరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ ఫైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా - కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2 - సిద్దమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది.

మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి.

వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్సయ్యిందా



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు ఫుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం.

మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్దం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్దమో అర్దం కానీ సన్నివేశం ఏర్ప డుతుం ది. మరి టీజర్ రిలీజ్ తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

## జాకీచాన్-శింబు కాంబినేషన్ ఊహించారా?





ఇటీవలే ముంబై వచ్చిన జాకీ చాన్ బాలీవుడ్ లో పూర్తిస్థాయిలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఛాన్స్ బాలీవుడ్ లో రాలేదు కానీ మాలీవుడ్ లో మాత్రం వచ్చినట్లు కనిపిస్తుంది. జాకీ చాన్ - శింబు హీరోలుగా మాలీవుడ్ లో ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.

దీనికి జ్యూడ్ అంథోనీ జోసెఫ్ దర్వకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఓ కీలక పాత్రలో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఆ సంగతి పక్కన బెడితే అనూహ్యంగా ఈ కాంబినేషన్ తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది. భారతీయ చిత్రాల్లో నటించాలని ఉందని జాకీచాన్ చాలా సందర్భాల్లో ఇండియా వచ్చినప్పుడు చెప్పారు. కానీ సీరియస్ గా ఆయన ముంబైలో ఉండి ప్రయత్నాలు చేసింది లేదు. అయితే కొన్ని ఒకటి రెండు చిత్రాల కోసం జాకీచాన్ బాలీవుడ్ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంలో చేసారు. కానీ అవి పెద్దగా ఆడలేదు.

ఆ తర్వాత ఆయన భారతీయ చిత్రాలపై దృష్టి పెట్టలేదు. తాజాగా కరాటే కిడ్ లెజెండ్స్ ప్రచారంలో భాగంగా హిందీ సినిమా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీష్ లో రిలీజ్ అవుతుంది. జాకీచాన్ అంటే భారత్ లో అన్ని భాషలకు సుపరిచితుడే.

విదేశీ నటుడైనా? గ్రామాల్లోనూ జాకీ చాన్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు. అలాంటి నటుడితో శింబు కలవడం అన్నది ఆసక్తికరం. శింబు కెరీర్ విషయంలో సరైన అవకాశాలు ఇప్ప డిప్పుడే అందుకుంటున్నాడు. థగ్ లైఫ్ లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత శింబు ఇమేజ్ రెట్టింపు అవుతుంది అనే అంచనాలున్నాయి. ఇంతలోనే జాకీఛాన్ తో సినిమా శింబు సినిమా అనే ప్రచారం పీక్స్ కు చేరుతుంది.

## హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?

సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. తాజాగా రేపు భైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి.
.

మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి.s ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది.

అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.




## రెండు క్లైమాక్సులు కన్ఫ్యూజ్ చేయవా?



ఇటీవలే - హౌస్ ఫుల్ - ఫ్రాంఛైజీ నుంచి కొత్త సినిమా ట్రైలర్ విడుదలై బంపర్ హిట్టయింది. ఈ ట్రైలర్ సినిమాపై ఉత్కంఠను పెంచింది. ఒక గంటలోపు ఇది 9 లక్షల వీక్షణలను పొందింది. ఇది 163 నిమిషాల రన్‌టైమ్‌తో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమని తెలుస్తోంది.

జూన్ 6న సినిమా రిలీజ్ కానుండగా, ఈ సస్పెన్స్ మిస్టరీ, కామెడీ డ్రామా సినిమాకి రెండు క్లైమాక్సులు ఉంటాయని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులో చివరి వరకూ హంతకుడు ఎవరు? అనేది ఎవరికీ తెలీదట. ఇలాంటి సస్పెన్స్ ఇంతకుమునుపు ఎన్నడూ ప్రేక్షకులు అనుభవించి ఉండరు అని చెబుతున్నారు. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ,అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని హౌస్‌ఫుల్ 5 , హౌస్‌ఫుల్ 5... అనే రెండు పేర్లతో రిలీజ్ చేస్తారట. ఈ చిత్రానికి రెండు క్లైమాక్సులు ఉన్న విషయాన్ని సాజిద్ నడియాడ్ వాలా స్వయంగా రివీల్ చేయడం ఆసక్తిని పెంచింది. ఒక రకంగా రెండు క్లైమాక్సులు అనే కాన్సెప్ట్ నిజంగా ఆశ్చర్యం కలిగించేది. మిస్టరీ థ్రిల్లర్ హాలీవుడ్ రేంజులో ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టిపడేస్తుందని చెబుతున్నారు. అయితే రెండు క్లైమాక్సులు దేనికి? అంటే...

కచ్చితంగా దక్షిణాది ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్ కి రెండో ఆప్షన్ ఇచ్చారా? అన్న చర్చా సాగుతోంది. ప్రేక్షకుల అభిరుచి మేరకే మేకర్స్ తెలివిగా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. మరో ఐదారు రోజులు ఆగితే దీనిపై థియేటర్లలోనే ఆడియెన్ కి క్లారిటీ వచ్చేస్తుంది. వెయిట్ అండ్ సీ..

## అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?



హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు.

దీంతో ఇంకేముంది.. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ దానికి



అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశురామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది.

అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమాన పడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్ అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారంతా రీల్ కపుల్.. రియల్ కపుల్ గా మారాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com